RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన


TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.
9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD
సంపుటి : 11 సంచిక : 93 ఆదివారం 16 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## రాహుల్ గాంధీతో
# రేవంత్ రెడ్డి భేటీ

- జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు
- సమావేశానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- జూబ్లీహిల్స్ విజయం, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చ
- త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలపైనా చర్చ
- జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారం
- ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెర



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఢిల్లీలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కీలక సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు.తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ భేటీకి హాజరయ్యారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ గెలుపు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు - మిగతా 2 లో

## తెలంగాణ హైకోర్టు
# వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

- ప్రత్యక్షమైన బెట్టింగ్ సైట్!
- తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి
- ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు




తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, - మిగతా 2 లో

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- ఫలితాలు వచ్చి కొన్ని గంటలు గడవక ముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం
- మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ



2 లో..

## గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను
# గాలికి వదిలేసిన గత ప్రభుత్వాలు

- గుజరాత్ పర్యటనలో ప్రధాని
- జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో పాల్గొన్న మోదీ
- వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగం
- స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదన్న ప్రధాని నరేంద్రమోదీ
- గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో పాల్గొన్న మోదీ



వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం - మిగతా 2 లో

## కుటుంబానికో పారిశ్రామికవేత్తే లక్ష్యం

- రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం
- ఏపీలో రూ.10 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్
- 2029 నాటికి 20 వేలకు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాల కల్పన ధ్యేయమన్న లోకేశ్
- ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- స్టార్టప్‌లకు ప్రభుత్వమే తొలి కస్టమర్‌గా ఉంటుందని ప్రకటన
- మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో కీలక ఒప్పందాలు




ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ల హబ్‌గా, దేశానికి టెక్ రాజధానిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. "కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త" అన్నదే తమ ప్రభుత్వ - మిగతా 2 లో

## ముఠాల
# మూలాలు తేల్చండి




2 లో..

- విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్
- విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్
- ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం
- నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ
- కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం

## సీఐఐ సదస్సు వేదికగా
# ఏపీకి పెట్టుబడుల పంట

- రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఆలోచనలనూ పంచుకోగలిగాం - ముఖ్యమంత్రి చంద్రబాబు
- పెట్టుబడుల ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్న సీఎం
- దావోస్ తరహాలో ఈ సెషన్లు నిర్వహించగలిగామని వెల్లడి
- విశాఖ సీఐఐ సదస్సు వాలిడిటరీ సెషన్‌లో ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- ఎల్జీ కెమ్, ఇఫ్కో, జపాన్, న్యూజిలాండ్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం



విశాఖలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వాలిడిటరీ సెషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సు ఇవాల్టితో ముగుస్తుందన్నారు. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. భాగస్వామ్యాలు, పెట్టుబడులు, ఎంవోయూలు ఇలా 67 సెషన్లను రెండ్రోజుల్లో నిర్వహించగలిగామని సీఎం వివరించారు. దావోస్ తరహాలో ఈ సెషన్లను నిర్వహించగలిగామని హర్షం వ్యక్తం చేశారు. సదస్సు ద్వారా పెట్టుబడులు మాత్రమే - మిగతా 2 లో

# సంపాదకీయం

## సిరియా దశ మారుతుందా?



అమెరికా అధ్యక్ష పీఠాన్ని డోనాల్డ్ ట్రంప్ దాదాపు పది నెలల క్రితం అధిరోహించాక ఎన్నో వింతలు చోటుచేసుకుంటున్నాయి. ఆ వరసలో సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షరా రాక కూడా ఒకటి. ఒక దేశాధ్యక్షుణ్ణి మీడియా సాక్షిగా తీవ్రంగా మందలించటం, ఆయనతో వాదులాటకు దిగటంతో ట్రంప్ ఏలుబడి మొదలైంది. కానీ ఆ 'సత్కారం' అందుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ దాన్నంతటినీ దిగమింగుకుని అనంతర కాలంలో ట్రంప్‌తో చేతులు కలిపి, తమ ఖనిజ సంపద అప్పగించేందుకు ఒప్పందం కుదుర్చుకుని ఆయన మెప్పు పొందారు.ఇప్పుడు షరాకు రెడ్ కార్పెట్ పరచటంలోని అంతరార్థం ఏమిటో మున్ముందు తెలుస్తుంది. పైకి చెబుతున్న కారణమైతే ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్)పై పోరాటానికి సంఘటితమైన 88 దేశాలతో సిరియా చేతులు కలపటానికి సిద్ధపడటం. తాము ఏమనుకుంటే మిగతా ప్రపంచం కూడా అలాగే అనుకోవాలని అమెరికా భావిస్తుంటుంది. ఏడేళ్ల క్రితం అమెరికా దృష్టిలో అల్ షరా కరుడుగట్టిన ఉగ్రవాది. అతన్ని పట్టిస్తే కోటి డాలర్లు ఇస్తామంటూ ప్రకటించింది. నిరుడు డిసెంబర్‌లో జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆ నజారానాను ఉపసంహరించుకున్నారు.మొన్న జూలైలో షరా ఆధ్వర్యంలోని హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టీఎస్)పై ఉగ్రవాద సంస్థ ముద్రను రద్దుచేశారు. సిరియాపై ఉన్న ఆర్థిక ఆంక్షలను రద్దు చేస్తామని మే నెలలో ప్రకటించటంతోపాటు సౌదీ అరేబియాలో ట్రంప్ ఆయన్ను కలుసుకున్నారు. మరో నాలుగు రోజుల్లో షరా అధ్యక్ష హోదాలో అమెరికా సందర్శిస్తారనగా మొన్న గురువారం ఆదరాబాదరాగా భద్రతా మండలి సమావేశమై నిషేధిత ఉగ్రవాదుల జాబితా నుంచి ఆయన పేరును తొలగించింది. చైనా మినహా మిగిలిన 14 సభ్య దేశాలూ మరో మాట లేకుండా ఆ తీర్మానానికి అనుకూలంగా ఓటేశాయి.అమెరికా తాజా నిర్ణయాలు తప్పని, గత వైఖరే సరైందని ఎవరూ అనరు. కానీ తల్చుకున్నదే తడవుగా ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవటం, వాటికి భద్రతా మండలి వంటి సంస్థలు సైతం ఎలాంటి ప్రశ్నలూ లేవనెత్తకుండా అంగీకరించటం ఆందోళన కలిగించే అంశం. అమెరికా ఆగ్రహించినంత కాలమూ ఆ దేశంతో సంబంధాలు కలిగి ఉన్నందుకు అమెరికా తీసుకున్న చర్యలతో నష్టపోయిన దేశాల మాటేమిటి? ఇప్పుడు ఇరాన్‌పైనా, రష్యాపైనా ఆంక్షలున్నాయి. వాటితో వాణిజ్య సంబంధాలు నెరపుతున్నందుకు మన దేశంపై ట్రంప్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అందరూ తమకు తోకల్లా ఉండాలన్నది అమెరికా విధానం.సిరియాపై అమెరికా ఆంక్షలు ఈనాటివి కాదు. గత ఎనభైయ్యేళ్లుగా... అంటే 1946లో ఆ దేశం ఫ్రాన్స్ నుంచి స్వాతంత్ర్యం పొందినప్పటినుంచి కొనసాగుతున్నాయి. 1979లో రీగన్, అటుతర్వాత జార్జి బుష్, ఒబామా వాటిని మరింత పెంచారు. 2003లో అమెరికా ఇరాక్‌ను దురాక్రమించినప్పుడు షరా పట్టుబడ్డారు. ఆయన్ను 2011 వరకూ అమెరికా జైల్లో నిర్బంధించారు. అక్కడ పరివర్తన పొంది విడుదలయ్యాక సిరియా వెళ్లి అల్ కాయిదాతో, అటుతర్వాత ఐఎస్‌తో చేతులు కలపటం, హెచ్‌టీఎస్ స్థాపించటం, 2013లో అమెరికా ఆయనను ఉగ్రవాదిగా ప్రకటించటం చరిత్ర.షరా పలుకుబడి ఉన్న ఉత్తర సిరియా ప్రాంతంలో ఐఎస్ చీఫ్ అబూ బకర్ బగ్దాదీని 2019లో అమెరికా దళాలు మట్టుబెట్టాయి. ఆ మాటెలా ఉన్నా ప్రస్తుతం ఆయన ఏలుబడిలో గత పది నెలలుగా సిరియాలోని మైనారిటీ వర్గాలైన అలావైట్‌లు, డ్రూజ్‌లు, క్రైస్తవులు తీవ్ర అగచాట్లు పడుతున్నారు. షరా అనుకూల మిలిటెంట్ సంస్థలు ఇళ్లల్లోకి చొరబడి కాల్చిచంపటం, ఎత్తయిన భవంతుల నుంచి దూకమని హుకుం జారీచేసి ప్రాణాలు తీయటం కొన సాగుతోంది.మొన్న మార్చిలో దాదాపు 2,000 మంది ఆ హింసాకాండకు బలయ్యారు. వాటి నివారణపై ట్రంప్, షరా ఏం మాట్లాడుకున్నారో తెలియదు. కానీ శిథిలాల దిబ్బగా ఉన్న సిరియాలో 90 శాతంమంది పౌరులు తీవ్ర దారిద్ర్యంలో మగ్గుతున్నారు. దేశ పునర్నిర్మాణానికి కనీసం 20,000 కోట్ల డాలర్లు అవసరమవుతాయని ప్రపంచ బ్యాంకు అంచనా. ట్రంప్%-%షరా సమావేశం తర్వాతైనా సిరియాలో సాధారణ పరిస్థితులు నెలకొని, అది ఆర్థికంగా పుంజుకుంటే మంచిదే.

## ముఠాల మూలాలు తేల్చండి

**మొదటిపేజీ తరువాయి** - విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్టంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ

**మొదటిపేజీ తరువాయి** - త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని అధిష్ఠానం సంకేతాలు పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

**మొదటిపేజీ తరువాయి** - న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు.విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం టెక్నికల్ బృందాలు వెబ్‌సైట్ భద్రతను బలోపేతం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి. న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్ ఫలితాలు వచ్చి కొన్ని గంటలు గడవక ముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

# సీఐఐ సదస్సు వేదికగా ఏపీకి పెట్టుబడుల పంట

**మొదటిపేజీ తరువాయి** -
కాదు ఆలోచనల్ని కూడా పరస్పరం పంచుకోగలిగామన్నారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. 700కు పైగా బీటూబీ సమావేశాలు జరిగాయన్నారు.దేశానికి ప్రధాని మోదీ లాంటి బలమైన నాయకత్వం ఉందని, కేంద్రంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాలున్నాయని ధీమా వ్యక్తం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల్ని పాలసీలను తయారు చేసుకుంటున్నామని తెలిపారు. గడచిన రెండు రోజులుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు.ఈ పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు. కార్మిక, ఆర్థిక, ఇన్‌ఫ్రా సంస్కరణల్ని పరిశ్రమలకు అనుకూలంగా మార్చామన్నారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాను ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తుందన్న చంద్రబాబు, దీనికి ప్రభుత్వ హామీ కూడా ఉంటుందని ప్రకటించారు. వచ్చే ఏడాది కూడా పెట్టుబడుల సదస్సుకు మీరంతా హాజరు కావాలని ఆహ్వానం పలుకుతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తరచూ పర్యటించాలని పారిశ్రామిక వేత్తలందరినీ కోరారు. భాగస్వామ్య సదస్సుకు హాజరైన అతిథులకు ముఖ్యమంత్రి జ్ఞాపికలు అందించారు.

***వివిధ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం :*** అంతకుముందు సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి సాధించి సరఫరా చేయాలనేది కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగామని తెలిపారు. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలని సీఎం చంద్రబాబు కోరారు.

***తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ :*** 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలనే ఆలోచన సాకారం అయ్యిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని అభిప్రాయపడ్డారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం కాబట్టి ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేశారని గుర్తుచేశారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పని చేస్తుందని లోకేశ్ వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలను కోరారు.ఈ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదు, ఇంధన వ్యవస్థల రక్షణ కోసం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని తెలిపారు. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటు చేసుకుంటున్నామని వెల్లడించారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని జెరెమీ జెర్గెన్స్ తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరం అవుతుందన్నారు.

***కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ :***
అలాగే సీఐఐ భాగస్వామ్య సదస్సు లో కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని సీఎం కోరారు. విశాఖ - కాకినాడ - భీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, బీచ్ టూరిజం, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది. భేటీలో మంత్రి కందుల దుర్గేష్, అధికారులు పాల్గొన్నారు.విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ సనూభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

***అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ :*** ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన చేశారు. జేఎస్‌డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని సీఎం యున్జోకోను కోరారు.

***రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి :***
గ్లోబల్ హాస్పిటాలిటీ రంగంలో ప్రముఖ సంస్థ అట్మాస్పియర్ కోర్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆ సంస్థ దక్షిణాసియా ఎండీ సౌవాగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటళ్ల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్పియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్పియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గండికోటలో అడ్వెంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు ఆలోచన చేయాలని సూచించారు. బొబ్బిలి-విజయనగరం ప్యాలెస్‌లను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై సూచనలివ్వాలని కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్పియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు అజేయ్ జైన్, ఆమ్రపాలిలు పాల్గొన్నారు.

# కుటుంబానికో పారిశ్రామికవేత్తే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** - దార్శనికత అని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిందని తెలిపారు.సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో 'ఆర్ టిఐహెచ్-వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' అంశంపై జరిగిన సదస్సులో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2029 నాటికి రాష్ట్రాన్ని ఇన్నొవేషన్ ఆధారిత వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీని ద్వారా 20,000కు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలు సృష్టించడమే ధ్యేయమని వివరించారు. ఇది కేవలం స్టార్టప్‌ల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, విద్యార్థుల నుంచి ప్రభుత్వ శాఖల వరకు అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్‌సెట్ కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ దార్శనికతకు కార్యరూపం




ఇచ్చేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులను ఇది ఒకే వేదికపైకి తెస్తుందన్నారు. స్టార్టప్‌లకు ప్రభుత్వమే తొలి కస్టమర్‌గా ఉంటుందని, ప్రభుత్వ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు హ్యాకథాన్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ లక్ష్యాల సాధన కోసమే 'ఏపీ ఇన్నోవేషన్ %ఽ% స్టార్టప్ పాలసీ 2024'ను ప్రవేశపెట్టినట్టు లోకేశ్ వెల్లడించారు.

**మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ**

ఈ కార్యక్రమం సందర్భంగా మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) జరిగాయి. ముఖ్యంగా ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10,000 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, ఏపీ వాగ వంటి ఇతర సంస్థలతోనూ ఒప్పందాలు కుదిరాయి. ఈ కార్యక్రమంలో ఆర్ టీఐహెచ్ సీఈఓ ధాత్రి రెడ్డి, టాటా ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా తదితరులు పాల్గొన్నారు.

# గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను గాలికి వదిలేసిన గత ప్రభుత్వాలు

**మొదటిపేజీ తరువాయి** - బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం



ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఏపీలో పెట్టుబడుల సునామీ

## సెమీకండక్టర్ల నుంచి షిప్ యార్డ్ వరకు కీలక ఒప్పందాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి పథంలో నడిపించేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా టెక్నాలజీ, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం వేదికగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు.మరోవైపు, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన శ్రీకాకుళం ఎయిర్ పోర్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదరడం విశేషం.

**టెక్నాలజీలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టే దిశగా...**

క్వాంటం టెక్నాలజీ రంగంలో దేశాన్ని ముందుండి నడిపించే సత్తా ఆంధ్రప్రదేశ్‌కు ఉందని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో 'ఆత్మనిర్భర్ క్వాంటం' అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఏదైనా అమలు చేయాలంటే ముందు ఒక కల ఉండాలి. మేం కేవలం కలలు కనడమే కాదు, వాటిని సాకారం కూడా చేస్తాం. అందుకే దేశంలోనే తొలిసారిగా క్వాంటం మిషన్, యాక్షన్ ప్లాన్, రోడ్ మ్యాప్ రూపొందించాం" అని అన్నారు.అమరావతిలో ఏర్పాటు చేయనున్న 'క్వాంటం వ్యాలీ'కి నాలుగు మూలస్తంభాలు ఉన్నాయని, అవి.. క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ప్రతిభావంతులైన ఎకోసిస్టమ్ నిర్మాణం, హార్డ్‌వేర్ తయారీ అని వివరించారు.ఈ కార్యక్రమంలోనే ఆంధ్రప్రదేశ్ క్వాంటం కంప్యూటింగ్ పాలసీ (2025-30)ని విడుదల చేశారు. అనంతరం క్వాంటం టెక్నాలజీ రంగంలో 23 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి.ఇదే క్రమంలో, ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, సెమీకండక్టర్ల తయారీలో ప్రసిద్ధిగాంచిన సిలికాన్ జెన్ సంస్థ చైర్మన్ చీదా చిదంబరంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో సెమీకండక్టర్ల ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్) యూనిట్, చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ ఐటీ, సెమీకండక్టర్స్ పాలసీ 2.0 దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు.దీనిపై చిదంబరం సానుకూలంగా స్పందిస్తూ, హై-బ్యాండ్‌విడ్త్ మెమరీ వంటి అధునాతన భాగాల తయారీపై తమకు ఆసక్తి ఉందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**గోవా షిప్ యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేశ్ వాసుదేవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ**

రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడంలో భాగంగా గోవా షిప్ యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేశ్



వాసుదేవన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఏపీలో ఇంటిగ్రేటెడ్ షిప్ బిల్డింగ్ రిపేర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు సంస్థను అభినందించారు. దీని ద్వారా సుమారు 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆదికేశ్ తెలిపారు. భారత నావికాదళం, తీర రక్షక దళానికి తమ సంస్థ సేవలు అందిస్తోందని, 1057 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉన్న ఏపీలో పెట్టుబడి పెట్టడం సరైన నిర్ణయమని మంత్రి పేర్కొన్నారు. అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు జెలెస్ట్రా పవర్ సీఈఓ పరాగ్ శర్మతో లోకేశ్ భేటీ అయ్యారు. సోలార్ ప్యానెళ్లు, విండ్ టర్బైన్ భాగాలు, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్ కోసం ఏపీలో ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోర్టుకు సమీపంలో యూనిట్ ఏర్పాటు చేస్తే ఎగుమతులకు సులభంగా ఉంటుందని సూచించారు. రాష్ట్రంలో ఉన్న విశాలమైన తీరప్రాంతం, రోడ్డు, రైల్వే కనెక్టివిటీ, త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

**అమరావతిలో ఫుట్‌బాల్ స్టేడియం**

పారిశ్రామిక రంగంతో పాటు క్రీడారంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (%ూ×ఖీఖీ%) చైర్మన్ కల్యాణ్ చౌబేతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. అమరావతిలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించనున్నట్లు చౌబే ప్రకటించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచి ఫుట్‌బాల్‌ను ప్రోత్సహించేందుకు పీఈటీలకు శిక్షణ ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖతో కలిసి పనిచేస్తామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటీవల డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో 3 శాతం రిజర్వేషన్ కల్పించామని మంత్రి గుర్తుచేశారు.

**శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఊతమిచ్చేలా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (%ూూూణజ%) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఎయిర్ పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్రలో కనెక్టివిటీ పెరిగి పర్యాటక, ఆర్థిక రంగాలు అభివృద్ధి చెందుతాయని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోందని, త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 16 - 11 - 2025


## గుడి నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంట మహేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృషి చెన్నకేశవులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్ మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రావుల మైపాల్ రెడ్డి,బండి శివకుమార్,చల్ల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15 (తెలంగాణ సేన) :** గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఇక్కడ డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమంలో 303 కేసుల పరిష్కరణ..




**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15 (తెలంగాణ సేన) :** శనివారం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమంలో 303 కేసులను పరిష్కరించడం జరిగిందని అందుకు గాను 61,53,958 రూపాయలను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షురాలు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ బి.పుష్పలత తెలిపారు.

**కేసుల వివరాలు:**

మోటార్ వాహన ప్రమాద కేసులు: 01,సివిల్ తగాదాలు : 14 భూ సేకరణ కేసులు: 02, క్రిమినల్ కేసులు: 278, ఎక్సైజ్ కేసులు: 04, చెక్ బౌన్స్ కేసులు : 03, కుటుంబ తగాదాలు : 01, ఈ కార్యక్రమంలో గౌరవ పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల కమ్ కార్యదర్శి శ్రీ.పి. లక్ష్మణాచారి , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి , శ్రీ.ఎ. ??ప్రవీణ్ , 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి , శ్రీమతి కె. సృజన , %××% వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కుమారి జి. మేఘన, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్, లోక్ అదాలత్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, పోలీసులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ





**వేములవాడ, నవంబర్ 15 (తెలంగాణ సేన) :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 07 లక్షల విలువ గల,రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 03 లక్షల 48 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు.

## భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ, అధికారులు పర్యవేక్షణ...



**వేములవాడ, నవంబర్ 15 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా భారీగా భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, పట్టణ సీఐ వీర ప్రసాద్ కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కోడె క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, లడ్డు కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. పర్యవేక్షణ కార్యక్రమంలో ఎస్సై ఎల్లా గౌడ్, డి.ఈ. రఘునందన్, ఏ.ఈ.ఓ శ్రావణ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిర్స ముండా 150 వ జయంతి



కొత్తగూడ తెలంగాణ సేన: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్ నందు ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" ఆధ్వర్యంలో ఘనంగా బిర్స ముండా 150 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ... బ్రిటిష్ పాలనను తొలిసారి వ్యతిరేకించి స్వయంపాలన నినాదంతో భారతదేశంలోని ఆదివాసి ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రధాత "బిర్స ముండా" బిర్స ముండా భారతీయ గిరిజన స్వాతంత్ర సమరయోధుడు మరియు జానపద నాయకుడు బిర్స 19వ శతాబ్దంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ముండా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. నవంబర్ 15 1875 బెంగాల్ ప్రెసిడెంట్ లోని ఉలిహాట్ (ప్రస్తుతం ఝూర?ండ్ రాష్ట్రం లో ఉంది) ముండా తెగకు చెందిన సుగుణ ముండ-కర్మి హాటు దంపతులకు బీర్సా జన్మించాడు.ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు. బిర్స ముండా బాల్యంలో చదువుకోవాలంటే క్రిస్టియన్ మతంలోకి చేరాలి అని బ్రిటిష్ వారు రూల్స్ పెట్టారు.ఆ నిబంధనలు నచ్చని బీర్సా బ్రిటిష్ వారి ఆగడాలకు దోపిడీలకు అణిచివేతలు చూస్తూ పెరిగి పెద్దవాడు అయ్యాక ఆదివాసీ ప్రజల పేదరికన్ని బాధలను చూసి బ్రిటిష్ వారి నుండి తమ తెగ ప్రజలకు స్వయ%శీ% పాలన కావాలని స్వేచ్ఛగా బ్రతకాలని బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా పోరాటం మొదలు పెట్టాడు. 1886-1894 నాటి సర్దారీ ఉద్యమం బిర్స ముండా తిరుగు బాటుకు ఆధారం. ఇది భూమిజ్-ముండా ముఖ్య నాయకుల నాయకత్వం లో పోరాడింది. 1894 అక్టోబర్ 01 బ్రిటిష్ వారి పై పన్ను మాఫీ కోసం ఉద్యమం. 1895లో బీర్సా అరెస్టు అయి రెండు సంవత్సరాలు "హాజరిబాగ్" సెంటర్ జైలు లో శిక్ష అనంతరం జైలు నుంచి బయటికి వచ్చాక బీర్సముండా తన తెగ ప్రజలకు నైతిక విలువలు గిరిజన సాంస్కృతి-సంప్రదాయాలు ఆచరించాల్సిన అవసరాన్ని వివరించారు. మన దేశ సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని సూచించాడు. ఆరోజుల్లో తెల్లోళ్ల వాళ్ళ తాబేధార్లు ఆదివాసిల సాగు భూములకు పన్నులు విధించేవారు. వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారు భూములుగా మార్చేవారు. దీంతో చాలామంది ప్రజలు అస్సాంలోని తేయకు తోటల్లో కూలి పనుల కోసం వలస వెళ్లేవారు దీన్ని గమనించిన బిర్స ముండా వనజీవులందరినీ సమావేశపరిచి బ్రిటిషర్ల కప్పాలపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. తెల్లోలను తరిమికొట్టాలని పిలుపునిచ్చాడు. అనుచరులతో కలిసి బాణాలు వీళ్ళంబులు ఆయుధాలు ధరించి 1899 డిసెంబర్ 24 న భారీ " ఉల్ గులాన్ "(తిరుగుబాటు ర్యాలీ)నిర్వహించాడు. ఈ చర్యలను గమనించిన బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి 1900 సంవత్సరంలో ఫిబ్రవరి 3న బంధించి రాంచి జైలుకు తరలించి అక్కడ గుట్టు చప్పుడు కాకుండా విశాప్రయోగం చేసి బలి తీసుకున్నారు. పట్టుమని పాతికేళ్ళు కూడా నిండని వయసులోనే దేశాన్ని పరాయి పాలన నుంచి విడిపించడం కోసం పరితపించిన ఒక ఆశాజ్యోతి బందీ ఖానాలో నాలుగు గోడల మధ్య 1900 జూన్ 9న ఆరిపోయింది.అనంతర కాలంలో బీర్సాస్ఫూర్తితో ముండా, ఓరియన్,సంతాలు తెగలు తమ హక్కులను సాధించుకున్నారు,ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయంపాలన అధికారం రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ద్వారా లభించింది.తరువాత వందేళ్ళకు (2000 నవంబర్ 15 న) ఆయన జయంతి నాడు దేశంలో 28వ రాష్ట్రంగా జార?ండ్ ఏర్పడింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం బిర్స ముండా సేవలను తగిన విధంగానే గుర్తు చేసుకుంటుంది.ఝూర?ండ్ రాజధాని రాంచీలో బిర్స ముండా పేరిట ఒక యూనివర్సిటీ,ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్,కాలేజీలు,పోస్టల్ స్టాంపులు,ఇతర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పింది. ఆదివాసి విప్లవ వీరుడు బిర్స ముండా నాటి బీహార్ లోని "దోమరి హిల్స్" తన పోరాటాన్ని ప్రారంభించాడు. ఆ కొండల నుంచే అప్పటి బ్రిటిష్ పాలకులపై అయన యుద్ధ%శీ% మొదలుపెట్టాడు. దీంతో బీర్స ముండా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఇక్కడి కొండల్లో ఓ స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. బిర్స ముండా జయంతిని భారత ప్రభుత్వం నవంబర్ 15 2021 నుండి "జన జాతీయ గౌరవ్ దివాస్" గ ప్రకటించి ప్రతి సంవత్సరం జరుపుకుంటుంది. దేశ రాజధాని ఢిల్లీ లోని సరయ్ కాలే ఖాన్ పేరు ని "బిర్స ముండా చౌక్" గ ఇటీవల మార్చబడింది. బిర్స ముండా భారతీయ ఆదివాసీ స్వాతంత్ర సమర యోధుడు, జానపద నాయకుడు భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది ఈ విధంగా గౌరవించబడిన ఏకైక ఆదివాసి పోరాట యోధుడు "బిర్సముండా". కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" నాయకులు అగబోయిన రవి కుంజ నర్సింగ రావు పూనెం సందీప్ ఈక విజయ్ మల్లెల సారయ్య ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు సిద్ధ బోయిన బిక్షం,కంగాల లక్ష్మీ నర్సు, సిద్ద బోయిన లక్ష్మి నారాయణ (డీలర్)ఆదివాసీ ప్రజా ప్రతినిధులు వజ్జ సారయ్య ఇర్ప రాజేశ్వర్ రావు తోలేం అనంత రావు ఆదివాసీ దొర పటేల్లా సంఘం వట్టం శ్రీను బాబు ఆదివాసీ నాయకులు కల్తీ రంజిత్ వట్టం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 50% మాత్రమే చిన్న చేపలు ప్రజా ప్రభుత్వం వచ్చాక 100% నాణ్యమైన చేప పిల్లల పంపిణీ

### మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

### మత్స్యశాఖ నిధులపై మంత్రి శ్రీహరి సూచనతో వెంటనే స్పందించిన సీఎం

### మత్స్యరంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి భారీగా 123 కోట్లు కేటాయింపు

### ముదిరాజ్ సమాజ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ ప్రత్యేక పట్టు.



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్:** మిడ్జిల్ గ్రామంలో నల్లచెరువులో చేప పిల్లల గ్రామంలోవిడుదల కార్యక్రమం నిర్వహించిన శ్రీ జనంపల్లి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మిడ్జిల్ మండల కేంద్రంలో ఉన్న నల్లచెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపల సంరక్షణ%-%వృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిన్న ఘనంగా నిర్వహించారు. నిన్నఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని చేప పిల్లలను చెరువులో వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల జీవనోపాధి స్థిరీకరణకు చేప పిల్లల పంపిణీ కీలకమని తెలిపారు. నల్లచెరువులో వదిలిన అధిక నాణ్యత గల చేప పిల్లలు వచ్చే నెలల్లోనే మత్స్యోత్పత్తి పెరుగుదలకు దోహదం చేస్తాయని, దీని ద్వారా స్థానిక మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక లాభాలు చేకూరతాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు అందక, 50 శాతం మాత్రమే చిన్న సైజు చేపల పంపిణీ జరిగిందని గుర్తు చేశారు. దీనివల్ల మత్స్యకారులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల సమస్యలను సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, చేపల సైజు పెంచి 100% చేప పిల్లల పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా చేయాలని తాను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రతిపాదనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి గారు, మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజీనామా లేకుండా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో మత్స్యశాఖకు నిధులు కేటాయించాలని మంత్రి వాకిటి శ్రీహరి గారు ప్రతిపాదించగా, వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మత్స్యశాఖ అభివృద్ధి కోసం 123 కోట్ల రూపాయలు కేటాయించడం ప్రజా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను రుజువు చేస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. 2025- 26 సంవత్సరము గాను జడ్చర్ల నియోజకవర్గంలోని 389 చెరువులకు దాదాపుగా 49.53 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని సౌకర్యాలు, సాంకేతిక సహకారం, శిక్షణను కూడా అందిస్తోందని వెల్లడించిన ఎమ్మెల్యే గారు, ప్రతి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేసి వాటిని రైతులు, మత్స్యకారులకు ఉపయుక్తంగా మార్చేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మత్సశాఖ జిల్లా అధ్యక్షులు గోనెల శ్రీనివాసులు గారు,%జావీజ% మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు,మత్స్య శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక మత్స్యకార సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కవితక్క మా ఇంటి ఆడబిడ్డ కానీ రాజకీయం వచ్చేసరికి తెలంగాణ ప్రేమే ప్రధానం"గులాబీ సైనికుడి ఆవేదన..



**తెలంగాణ సేన న్యూస్** :బీఆర్ఎస్ నాయకత్వంపై అపారమైన విశ్వాసం వ్యక్తం చేస్తూనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కుటుంబసభ్యురాలిగా గౌరవం అర్పిస్తూ, ఒక గులాబీ కార్యకర్త భావోద్వేగభరితమైన సందేశాన్ని విడుదల చేశారు.కవితక్క, మిమ్మల్ని ఎప్పటికీ మా ఇంటి ఆడబిడ్డగానే ఆదరిస్తాం. కానీ రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణ మీదున్న ప్రేమతో కేసీఆర్ వైపు, ఆయన నిర్మించిన పార్టీ వైపు మేము నిలబడతాం" అని పేర్కొన్నారు.లిక్కర్ స్కాం కేసులో కవితపై వచ్చిన ఆరోపణల గురించి మాట్లాడుతూ,అక్క, మీరు తప్పు చేశారో లేదో దేవుడికే ఎరుక. కానీ మీరు జైలులో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ క్యాడర్ మీకు అండగా నిలిచింది..ఇది కూడా నిజం" అన్నారు.అదే ఆరోపణల కారణంగా పార్టీకి ఎదురైన ఇమేజ్ డామేజ్, అలాగే ఆ కేసును ప్రతిపక్షాలు వినియోగించి "బిజెపితో బీఆర్ఎస్ పొత్తు" అంటూ ప్రచారం చేసిన విధానాన్ని కూడా కార్యకర్త ప్రస్తావించారు.''మీరు జైలులో ఉన్నంత కాలం కేసీఆర్ , కేటీఆర్ , హరీష్ రావు, ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు" అని ఆయన గుర్తు చేశారు.అయితే ఇప్పుడు కొంతమంది కాంగ్రెస్%-%బిజెపి నాయకులు, ఒకప్పుడు కవితను తీవ్రంగా విమర్శించినవారే%ొ%ఈరోజు ఆమెకు మద్దతుగా నటిస్తూ బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు.కార్యకర్త భావోద్వేగంగా పేర్కొన్న ముఖ్యమైన మాట:"అక్క, మీరు పార్టీకి దూరం కావడం వల్ల బాధపడింది కార్యకర్తే%ొ% మీరు తిరిగి పార్టీలో చేరితే సంతోషపడేది కూడా కార్యకర్తే. ప్రతీ తెలంగాణ ప్రేమికుడు మీరు మళ్లీ బీఆర్ఎస్‌లోకి రావాలని కోరుకుంటున్నాడు." చివరగా,:ఆ ఆశలను సజీవంగా ఉంచుతారని, గులాబీ సైనికుల మనసు విరగకుండా అడుగులు వేస్తారని కోరుకుంటున్నాను" అని సందేశాన్ని ముగించారు.

## సైబర్ నేరాల భారిన పడకుండా అప్రమత్తతే ప్రధాన ఆయుధం

### ఎస్పీ మహేష్ బి గితే.



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15 (తెలంగాణ సేన) : అత్యాశకు పోయి వ్యక్తిగత సమాచారం,బ్యాంకింగ్ సమాచారం ఎవరితో పంచుకోవద్దు. సైబర్ నేరాల నివారణలో ప్రజల సహకారం అత్యంత కీలకం. సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయాలి. గడిచిన సంవత్సర కాలంలో జిల్లాలో 64 కేసులు నమోదు,?54,97,683/- రూపాయలు రికవరీ బాధితులకు అందజేత డిజిటల్ యుగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాగాళ్ళు కూడా కొత్త కొత్త రూపాల్లో ప్రజలను మోసగిస్తున్నరని, వారి భారిన పడకుండా అప్రమత్తతే ప్రధాన ఆయుధం అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా,బ్యాంకింగ్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లింకులు, లక్కీ డ్రాలు,ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు వంటి అనేక మార్గాల్లో మోసగాళ్లు ప్రజల డేటా, డబ్బు ఎత్తుకుపోవడానికి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాల నివారణకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టడంలో సైబర్ క్రైమ్ టీ , సైబర్ వారియర్లు పకడ్బందిగా వ్యవహరిస్తు వచ్చిన ప్రతి పిర్యాదు వెంటనే నమోదు చేసి విచారణ ప్రారంభించడం, ఆధునిక సాంకేతికత ఆధారంగా గడిచిన సంవత్సరం కాలంలో జిల్లాలో 64 సైబర్ కేసులను నమోదు,వచ్చిన సైబర్ పిర్యాదులలో వెంటనే స్పందించి 36,29,853/- రూపాయలు ఫ్రీజ్ చేయడంతో పాటు బాధితులు కోల్పోయిన మొత్తం ?54,97,683/- రూపాయలను రికవరీ చేసి వారికి తిరిగి అందజేయడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ టీమ్, సైబర్ వారియర్లు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులను సందర్శిస్తూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ భద్రతపై అవగాహన పెంపొందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సైబర్ నేరాల భారిన పడకుండా ప్రజలకు సూచనలు. అనవసర కాల్స్ తెలియని లింకులను నమ్మవద్దు. బ్యాంక్ ఓటీపీ, పిన్, సీవివి ఎవరికీ చెప్పొద్దు. రుణ యాప్స్, ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్ పేరుతో వచ్చే సందేహాస్పద ఆఫర్లను నమ్మొద్దు. ఫేక్ ప్రొఫైల్స్, యూర్ కోడ్స్, ఫేక్ జాబ్ ఆఫర్లను గుర్తించి దూరంగా ఉండండి. మోసపోయిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

ఆదివారం 16 - 11 - 2025

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల సమావేశం

**వేములవాడ, నవంబర్ 15 (తెలంగాణ సేన) :** భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండలంలోని బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి గోపాటి సురేందర్రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి వేములవాడ రూరల్ మండలంలోని జిల్లా మరియు మండల పదాధికారులు శక్తి కేంద్రం ప్రముఖ్ ప్రబారీలు అన్ని గ్రామాల అధ్యక్షులు ముఖ్య నాయకులు హాజరు కావాల్సిందిగా కోరారు. అదేవిధంగా 18న సర్దార్ వల్లభాయ్ 150 వ జయంతి సందర్భంగా సిరిసిల్ల కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొనాలని ఈ యొక్క ర్యాలీకి కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు ముఖ్యఅతిథిగా వస్తున్నందున ప్రతీ కార్యకర్త తప్పనిసరిగా హాజరుకావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్ వనపర్తి పరశురాములు ఉపాధ్యక్షులు గుంటి వంశీకృష్ణ లింగంపల్లి కొండయ్య శక్తి కేంద్రం ప్రముఖ్ ఉప్పుల గౌతమ్ బూత్ అధ్యక్షులు కల్లెడ్ల నరేష్, లింగంపల్లి రాజు,నల్ల వెంకట్రెడ్డి, మారం కరుణాకర్ రెడ్డి, జంగం నరేష్, రోండ్ల మహేష్, సీనియర్ నాయకులు కటారి తిరుపతి, సామోజి గౌతమ్, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన సీపీఐ శత వార్షికోత్సవ బస్సు యాత్ర

## యాత్రను ప్రారంభించిన జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

**ముధోల్:నవంబర్ 15:తెలంగాణ సేన న్యూస్:** సీపీఐ శత వార్షికోత్సవ బస్సు యాత్ర శనివారం ముధోల్ నియోజకవర్గంలోని బాసర మండలంలోని ఘనంగా ప్రారంభమైంది.ఇట్టి బస్సు యాత్రను జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ప్రారంభించారు. ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రజల హక్కుల సాధనలో సీపీఐ పార్టీ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. స్వతంత్ర భారత దేశం ఏర్పడడంలో సీపీఐ నాయకులు చేసిన కృషిని మరువలేమన్నారు.నేడు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ప్రశ్నించే ఏకైక పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేసి సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని ఎద్దేవాచేశారు.ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి 8 గంటలే కార్మికులు పని చేసే విధంగా సీపీఐ సాధించిన విజయాన్ని కార్మిక చట్టాన్ని మార్చి వారిపై మరింత భారం మోపే ప్రయత్నం చేస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్మికులకు వ్యతిరేకంగా చేస్తున్న వారి ప్రయత్నాన్ని తప్పకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్మికులనే కాకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతులు దళారులకు దాసోహం అయ్యేలా వ్యవహరిస్తున్నారని వాపోయారు. సామాన్య ప్రజలపై భారం మోపుతూ కొద్ది మంది చేతిలో ప్రజాధనాన్ని పెడుతున్నారని వారికి పన్నులు మినహాయింపు వర్తింప చేసి ప్రజల వద్ద నుండి ప్రతి వస్తువుకు పన్ను వసూలు చేస్తున్నారని వెల్లడించారు.సామాన్య ప్రజలకు సీపీఐ అండగా ఉండి నిరంతరం వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి విలాస్,నాయకులు,పార్టీ సంబంధిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ చాంబర్ బిల్డింగ్ శంకుస్థాపన..



## ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 15:** బీజమ్మికుంట మార్కెట్ యార్డు నుండి విడిపోయి స్వతంత్ర మార్కెట్ యార్డ్ గా రూపొందిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చైర్మన్ ఛాంబర్ మరియు పాలకవర్గ సమావేశ భవనము లేనందున,రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారి చొరువతో బిల్డింగు నిర్మాణానికి మరియు ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి 79 లక్షల 50 యాబై వెయ్యిల రూపాయల నిధులు మంజూరు కాగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ అధ్యక్షతన శ్రీ వొడితల ప్రణవ్ గారి చేతుల మీదుగా ఈరోజు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన పాలకవర్గ భవనమునకు శంకుస్థాపన కార్యక్రమం చేయడమైనది. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషిచేసిన నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ గారికి,రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మరియు పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలుపునైనది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ ,ఉరుసు తిరుపతి, అక్కినపల్లి బిక్షపతి, శ్రీధర్ కెత్తే విజయేందర్ ,చక్కిలం దయాకర్ ,మిల్కూరి శ్రీనివాస్, నిగ్గుల లింగయ్య, కిన్నర కృష్ణమూర్తి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ ,మాట్ల రమేష్, మౌటం కుమారస్వామి, పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి పెండ్యాల తిరుపతిరెడ్డి ,విష్ణు దాసు ,వంశీధర్ రావు ,నాంపల్లి ప్రభాకర్, ప్రజాపతి, గూడెపు మొగిలయ్య ,ఆన్ కార్ అశోక్ భాష బోయిన రమేష్ ,శనిగరం రమేష్ ,పాక చంద్రమౌళి, మౌటం రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**మన్సూరాబాద్, నవంబర్ 15 :** మన్సూరాబాద్ ఆదర్శకాలనీలోని ఎరుకల నాంచారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, యూత్ ఫర్ సేవా ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వైద్యులు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నరసింహమూర్తి, గణేష్, ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్, యూత్ ఫర్ సేవా ప్రతినిధులు చరణ్, రాజశేఖర్, డబుల్ బెడ్ రూమ్ కాలనీ అధ్యక్షుడు గండికోట భీమరాజు, బి.సిద్ధు, క్రాంతి, సైదులు, లింగయ్య, దుర్గయ్య, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్, మల్లారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు వాలంటీర్ లుగా పాల్గొన్నారు

# ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది: కేటీఆర్

- పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం
- మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

# ముగిసిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడలు




**భైంసా:నవంబర్ 15:తెలంగాణ సేన న్యూస్:** భైంసా :పట్టణంలోనీ వినాయక్ నగరంలో గల నారాయణ పాఠశాలలో మూడు రోజుల పాటు నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడలను ఈ కిడ్స్ విద్యార్థులకు ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడలను ఎ జి యం ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు మరియు ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ వర లక్ష్మి ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు.అలాగే వారు క్రీడల గురించి మాట్లాడుతూ విద్యార్థుల నిత్య జీవితంలో ఆటలు ఆడటం చాలా ముఖ్యమని ,ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల్లో మానసికంగా మరియు ఆరోగ్యం గా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అలాగే శారీరక దారుఢ్య నికి ఎంతో దోహద పడతాయని అన్నారు.క్రీడలు ఆడటం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం ఏర్పడుతుందని ఎ జి యం మరియు ప్రిన్సిపాల్ అన్నారు. నారాయణ ప్రీమియర్ లీగ్ లో భాగంగా విద్యార్థులకు రకరకాల క్రీడలు నిర్వహించారు.బుక్ బ్యాలెన్స్,క్రాస్ ది రివర్,హార్డిల్ రేస్,కలెక్ట్ ద కోన్స్ మరియు రన్నింగ్ పోటీలు నిర్వహించారు.గెలిచిన క్రీడా కారులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎ జి యం ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు ,కో ఆర్డినేటర్ వర లక్ష్మీ,వి పి హరిత, ఎ వో గజ్జరం,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# శివాలయంలో భక్తుల పూజలు



**ముధోల్:నవంబర్ 15:తెలంగాణ సేన న్యూస్:** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశుపతినాథ్ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు. శనివారం ఏకాదశి సందర్భంగా డాంగే గంగాధర్ పటేల్ - యోగిత దంపతులు శివాలయంలో ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. దీంతో ఆలయంలో శివలింగానికి దంపతులు అభిషేక పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందజేశారు.


# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**ముధోల్:15నవంబర్(తెలంగాణ సేన న్యూస్):** మండల కేంద్రంలోని కోలిగల్లి కి చెందిన వరగంటి గంగాప్రసాద్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసాను కల్పించారు. ఆయన వెంట మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, పీఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, నాయకులు తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్, జీవన్ తో పాటు తదితరులున్నారు.

# వాగులో దూకి మహిళా మృతి

## కుమారుడు శ్రీనివాస్ గల్లంతు



**తెలంగాణ సేన నవంబర్ 15 ( బాసర ప్రతినిధి ):** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని టాక్లి గ్రామంలో శనివారం ఓ మహిళ వాగులు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు, బాసర ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల వివరాల ప్రకారం టాక్లి గ్రామానికి చెందిన చిల్లెవాడ్ హమ్మి బాయి, (55) తన కొడుకు శ్రీనివాస్ తో కలిసి గ్రామ సమీపంలో ఉన్న వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు వెల్లడించగా, ఈ నేపథ్యంలో గ్రామం నుండి నిజాంబాద్ బైంసా వెళ్లే ప్రధాన రహదారి మార్గ మధ్యలో గ్రామానికి ఆనుకొని ఉన్న వాగులో తల్లి వాగు వంతెన పై తల్లి కొడుకుల, చెప్పులు వదిలి దూకినట్లు స్పష్టంగా ఆనవాళ్లు కనబడుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన బాసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతురాలి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించగా, కుమారుడు శ్రీనివాస్ గల్లంతు కాగా, అతని ఆచూకీ కోసం స్థానికులతో కలిసి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు వాగు లో అక్కడక్కడ గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బాసర కేసు బాసర నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు బాసర ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీచర్ నర్సింలు



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ పద్మజ దంపతుల కుమారుడు వంశీ తేజ గౌడ్,కోడలు హర్షిత వివాహం హైదరాబాద్ నాగోల్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చేబర్తి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్ నర్సింలు, వారితోపాటు గ్రామ ప్రముఖులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ వివాహ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు అధికారులు అనధికారులు రాందాస్ గౌడ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ఉప్పల ప్రభాకర్ నాగలక్ష్మి దంపతుల ఏకైక పుత్రిక నాగజ్యోతి జై చందర్ ల వివాహం శనివారం హైదరాబాద్ లోని కొంపెల్లిలో జరుగగా కైలాసపురం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు, భక్తి రత్న అవార్డు గ్రహీత, ఐ వి ఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి నూతన వధూవరులను ఆశీర్వదించి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వరుని తల్లిదండ్రులు దాచేపల్లి మమతారాణి నాగేశ్వరరావు, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాం - ఈనెల 21 వరకు అనిల్ చోక్రాకు రిమాండ్

**అనిల్ చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు**

**షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి మద్యం ముడుపులను బదిలీ చేసినట్లు వెల్లడి**

**రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాశ్?రెడ్డి ఆధ్వర్యంలో వసూలకు పాల్పడినట్లు ఆధారాలు**



మద్యం కుంభకోణం కేసులో ఏ49 గా ఉన్న అనిల్‌చోక్రాకు రిమాండ్ విధించారు. అనిల్‌చోక్రాకు ఈనెల 21 వరకూ న్యాయస్థానం రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చింది. అనంతరం నిందితుడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించాలని కోర్టు ఆదేశాలను జారీ చేసింది.ఏ49గా అనిల్ చోక్రా: మద్యం ముడుపుల కేసులో ముంబయికి చెందిన అనిల్ చోక్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిలో అనిల్ చోక్రాకు సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. పోలీసులు నిందితుడ్ని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. మద్యం కేసులో ఏ49 నిందితుడిగా అనిల్ చోక్రా ఉన్నాడు. మద్యం ముడుపులను షెల్ కంపెనీల ద్వారా వైఎస్సార్సీపీ ప్రభుత్వ పెద్దలకు పంపినట్లు సిట్ నిర్ధారించింది. రూ.77 కోట్ల మేర షెల్ కంపెనీల ద్వారా అనిల్ చోక్రా తరలించినట్లు సిట్ గుర్తించింది. ముంబయిలో అనిల్ చోక్రాను అరెస్ట్ చేసి విజయవాడకు ట్రాన్సిట్ వారెంట్ పై సిట్ అధికారులు తీసుకుని వచ్చారు.సిండికేట్ సభ్యులకు బదలాయింపు: మద్యం కేసులో ఏ49గా ఉన్న అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు బయటపడ్డాయి. దీనికి సంబంధించి షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి మద్యం ముడుపులను అనిల్‌చోక్రా బదిలీ చేశారు. మద్యం కుంభకోణం ముడుపులను సిండికేట్ సభ్యులకు అక్రమంగా బదలాయించారు. రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అనిల్‌చోక్రా ఈ వసూళ్లకు పాల్పడ్డారు. వసూలు చేసిన మొత్తం రూ.77.55 కోట్లు ముంబయిలోని 4 షెల్ కంపెనీలకు అనిల్‌చోక్రా బదిలీ చేశారు.3 కంపెనీల నుంచి రూ.77 కోట్లు వసూలు: అదానీ డిస్టిలరీస్ నుంచి రూ.18 కోట్లు, లీలా డిస్టిలరీస్ నుంచి రూ.20 కోట్లను వసూలు చేశారు. స్పై ఆగ్రో నుంచి రూ.39 కోట్లు వసూలు చేసి షెల్ కంపెనీలకు సైతం బదిలీ చేశారు. మూడు కంపెనీల నుంచి దాదాపు రూ.77 కోట్లను వసూలు చేసి షెల్ కంపెనీలకు బదిలీ చేశారు.25 షెల్ కంపెనీల సమాచారం గుర్తింపు: అంతేకాకుండా నాలుగు షెల్ కంపెనీల నుంచి మరో 32 షెల్ కంపెనీలకు డబ్బును అడ్డగోలుగా దారి మళ్లించారు. షెల్ కంపెనీల్లో అక్రమ లావాదేవీల గుర్తింపునకు ముంబయిలో పోలీసులు పలుమార్లు దర్యాప్తును చేపట్టారు. ఈ ఏడాది మార్చి 10 నుంచి నవంబర్ 10 వరకు జరిగిన దీనికి సంబంధించి దర్యాప్తు జరిగింది. దర్యాప్తులో 25 షెల్ కంపెనీలను చిరునామాలతో సహా గుర్తించారు.మద్యం కేసు నగదును బులియన్ మార్కెట్‌లోకి అనిల్‌చోక్రా చేర్చారు. షెల్ కంపెనీలు, లీలా డిస్టిలరీస్‌కు జారీ చేసిన ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులను అధికారులు సీజ్ చేశారు. మొత్తం రూ. 221 కోట్ల నకిలీ ఇన్వాయిస్‌లు జారీ చేసినట్లు దర్యాప్తులో అధికారులు గుర్తించారు. వీటితోపాటు 36 షెల్ కంపెనీల్లో 20 ఇన్‌యాక్టివ్‌గా ఉండటంతో జీఎస్టీ అధికారులు వాటిని రద్దు చేశారు.షెల్ కంపెనీల ద్వారా అక్రమాలు: పదుల సంఖ్యలో సిమ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలను తెరిచి ఆర్థిక నేరాలకు అనిల్‌చోక్రా పాల్పడ్డాడు. దీనికి సంబంధించిన బ్యాంకు ఖాతాల లావాదేవీలు, కాల్ డేటా రికార్డ్స్, టెక్నికల్ డేటా వంటి తదితర వివరాలను పరిశీలించి అనిల్ చోక్రాను నిందితుడిగా సిట్ గుర్తించింది. అనిల్ చోక్రా షెల్ కంపెనీలు ఉపయోగించి మద్యం సరఫరాదారుల దగ్గర నుంచి వసూలు చేసిన డబ్బును బ్లాక్ మనీగా మార్చాడు. ఈ డబ్బులను ఎలా ఇతరులకు మళ్లించాడు అనే దానిపై ప్రస్తుతం విచారణ చేయాల్సి ఉంది.

# కర్నూలు నుంచి రిలయన్స్ కాంపా

**వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ఉత్పత్తి ప్రారంభం**

**విశాఖపట్నం సమీపంలోనూ ప్రాజెక్టు**

**రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఈడీ కేతన్‌మోదీ**






కర్నూలు జిల్లాలో రిలయన్స్ ఆధ్వర్యంలో బెవరేజెస్‌తో పాటు బిస్కట్లు, నూడుల్స్ సహా వివిధ రకాల ఆహార ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేతన్ మోదీ తెలిపారు. కర్నూలులో ఏర్పాటు చేసే ప్లాంటు నుంచి వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలోనే కాంపాకోలా ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా విశాఖపట్నంలో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. .వేగవంతంగా అనుమతులు: "ప్రభుత్వ విధానాలు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉన్నాయి అన్నారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో సహకరించిందని చెప్పారు. భూమి కేటాయింపు, ఇతర అనుమతులు వేగంగా లభించాయి అన్నారు. మేమూ అంతే త్వరగా ప్లాంట్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.కర్నూలు, విశాఖల్లో ప్రాజెక్టులు: 170 ఎకరాల్లో రూ.4,000 కోట్ల పెట్టుబడితో కర్నూలు, విశాఖపట్నాల్లో ప్రాజెక్టులు చేపడుతున్నామని ఆయన తెలిపారు. వీటి వల్ల 6,500 ఉద్యోగాలు లభిస్తాయని, ఉత్పత్తుల సేకరణతో రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కర్నూలు ప్లాంట్ రెండు దశల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మొదట కాంపాకోలా మార్కెట్లోకి తెస్తామన్నారు. తర్వాత దశలో వచ్చే సంవత్సరం చివరికి బిస్కట్లు, స్నాక్స్ ఇతర ఉత్పత్తులు వస్తాయని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ప్లాంట్లు: ఏపీ మాకు ఎంతో ప్రత్యేకం అని అన్నారు. మొదటి పైలట్ ప్రాజెక్టులను కూడా ఇక్కడే చేశామని చెప్పారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని పేర్కొన్నారు. మరెన్నో ప్లాంట్లు భవిష్యత్తులో ఏర్పాటు చేసే అవకాశం ఉంది" అని కేతన్ మోదీ తెలిపారు.పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉంది. దేశ వ్యాప్తంగా ఆహార పరిశ్రమ రంగంలో రూ.40 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కేంద్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందం పై కుదిరింది. ఇందులో భాగంగా ఏపీలోని కర్నూలు జిల్లాలో ఓ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు.ఇప్పటికే వివిధ వ్యాపారాలలో నిమగ్నమై ఉన్న రిలయన్స్ సంస్థ వేగంగా విస్తరిస్తోంది. వినియోగదారు ఉత్పత్తుల రంగంపై కూడా దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన ఏజీఎంలో తన పెట్టుబడి ప్రణాళికను వెల్లడించింది. ఆసియాలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులను ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ ప్రణాళికలో భాగంగా, ఇటీవల కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీలోని కర్నూలులో ఆహార మరియు పానీయాల యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు.

# 'కర్మ ఈజ్ బ్యాక్' అని నీ సొంత చెల్లి చెబుతోంది

**కేటీఆర్‌పై కాంగ్రెస్ నేత ఆగ్రహం**

**చింత చచ్చినా పులుపు తగ్గలేదన్నట్లు కేటీఆర్ తీరు ఉందన్న ఆది శ్రీనివాస్**

**జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినా అహంకారం తగ్గలేదని విమర్శలు**

**జూబ్లీహిల్స్ ప్రజల ముందు బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని వ్యాఖ్య**



"కర్మ ఈజ్ బ్యాక్" అని స్వయానా మీ చెల్లెలు చెబుతున్నారని, మీ బతుకు, మీ పార్టీ బతుకు గురించి కనీసం ఆమె చెబుతుంటే అయినా తెలుసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చింత చచ్చినా పులుపు తగ్గనట్లుగా కేటీఆర్ పరిస్థితి ఉందని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటికీ ఆయనలో అహంకారం తగ్గలేదని విమర్శించారు.ప్రజలు ఛీకొట్టి 12 గంటలు కాకముందే మీడియా ముందుకు వచ్చి తన బలుపును చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ గుర్తును గాడిదపై ఎక్కించి ఊరేగించామా అంటూ అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఓటర్ల ముందు కేటీఆర్, బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, ఫేక్ సర్వేలతో మైండ్ గేమ్ ప్లే చేసినా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు.ఒక్క ఎన్నికలో కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ అంటున్నారని, కానీ అసెంబ్లీ ఎన్నికలు మొదలు ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌ను చిత్తు చేశామని అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. నోరు మూసుకుంటే కొన్నాళ్లైనా బీఆర్ఎస్ తెలంగాణలో బతుకుతుందని, లేదంటే కేటీఆర్ నోటిమాటకే బీఆర్ఎస్ మట్టికరుస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు.

# నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే


**జమ్ముకశ్మీర్ డీజీపీ**

**శాంపిల్స్ తీస్తుండగా భారీ విస్ఫోటనం**

**ఈ దాడి తమ పనేనని ప్రకటించిన జైషేకు**

**చెందిన అనుబంధ సంస్థ**

**ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ**




జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు. ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు.హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది. అయితే డీజీపీ దీనిని ఖండించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని స్పష్టం చేశారు.డీజీపీ మీడియాతో మాట్లాడుతూ, ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించేందుకు సిద్ధం చేశామన్నారు. ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు పేలుడు సంభవించిందని తెలిపారు. మృతి చెందిన తొమ్మిది మందిలో ముగ్గురు ఫోరెన్సిక్ సిబ్బంది, రాష్ట్ర వైద్య సంస్థకు చెందిన ఒకరు, ఇద్దరు క్రైమ్ ఫొటోగ్రాఫర్లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఒక టైలర్ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 32 మంది గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిన్నదని, సమీపంలోని భవనాలు కూడా ప్రభావితమయ్యాయని ఆయన తెలిపారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్ము కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ, పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

# 27 ఓట్లతో జేడీయూ అభ్యర్థి 30 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి గెలుపు

**మూడు స్థానాల్లో 100 లోపు ఓట్లతో విజయం సాధించిన అభ్యర్థులు**

**192 స్థానాల్లో పోటీ చేస్తే ఒకేచోట గెలిచిన బీఎస్పీ**

**ఆ ఒక్కచోట కూడా కేవలం 30 ఓట్ల ఆధిక్యంతో విజయం**



బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పలు నియోజకవర్గాల్లో పోరు చివరి వరకు ఉత్కంఠగా సాగింది. చివరి రౌండ్ వరకు హోరాహోరీగా సాగి అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులు ఉన్నారు. మూడు స్థానాల్లో అభ్యర్థులు 100 లోపు మెజార్టీతో విజయం సాధించడం విశేషం. రాష్ట్రంలో బీఎస్పీ గెలుచుకున్న ఏకైక సీటు కూడా కేవలం 30 ఓట్లతో గెలవడం గమనార్హం.243 స్థానాలున్న బీహార్‌లో బీఎస్పీ 192 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. రామ్‌గడ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన సతీశ్ కుమార్ యాదవ్ తన సమీప బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై 30 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. సతీశ్ కుమార్ యాదవ్‌కు 72,689 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థికి 72,659 ఓట్లు వచ్చాయి.భోజ్‌పురి జిల్లాలోని సందేశ్ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా సమీప ఆర్జేడీ అభ్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.అగియాన్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మహేశ్ పాశ్వాన్ సమీప సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి శివప్రకాశ్ రంజన్‌పై 95 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.నబీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజార్టీతో ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్ కుమార్ సింగ్‌పై గెలుపొందారు.ధాకా నియోజకవర్గం స్థానాన్ని ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ రెహమాన్ గెలుచుకున్నారు. ఇక్కడి బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్ 178 ఓట్ల తేడాతో ఓడిపోయారు.ఫోర్బ్సగంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిస్వాన్ 221 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి విద్యాసాగర్‌పై విజయం సాధించారు.

# కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్‌పై బీజేపీ వేటు

**పార్టీ నుంచి సస్పెన్షన్**

**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణ**

**బీహార్ ఎన్నికల్లో గెలిచిన మరుసటి రోజే చర్యలు తీసుకోవడంపై చర్చ**

**ఎన్డీయే, నితీశ్ ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు వేటు**



క్రమశిక్షణా చర్యల్లో భాగంగా బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర మాజీ మంత్రి, బీహార్‌కు చెందిన సీనియర్ నేత ఆర్‌కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన మరుసటి రోజే ఈ చర్య తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఆయనపై ఈ వేటు వేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.కొంతకాలంగా ఆర్‌కే సింగ్ ఎన్డీయే నాయకత్వంపైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా తీవ్ర ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. "మీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుంది. దీనివల్ల పార్టీకి నష్టం వాటిల్లింది. అందుకే మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం. మిమ్మల్ని పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలి" అని బీజేపీ జారీ చేసిన నోటీసులో స్పష్టం చేసింది.గతంలో దౌత్యవేత్తగా, మన్మోహన్ సింగ్ హయాంలో కేంద్ర హోం సెక్రటరీగా పనిచేసిన ఆర్‌కే సింగ్, 2013లో బీజేపీలో చేరారు. బీహార్‌లోని ఆరా లోక్‌సభ స్థానం నుంచి 2014, 2019లలో రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2017లో మోదీ కేబినెట్‌లో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.

# యూపీలో ఘోరం.. ఒకే ఇంట్లో ఐదు శవాలు

**భార్యాపిల్లల గొంతుకోసి ఉరి వేసుకున్న భర్త**

**శ్రావస్తి జిల్లా కైలాశ్ పూర్ లో సంచలనం**

**ఐదు రోజుల కిందటే ముంబై నుంచి గ్రామానికి వచ్చిన కుటుంబం**



ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లా కైలాశ్ పూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఇటీవలే ముంబై నుంచి గ్రామానికి తిరిగి వచ్చిన ఓ కుటుంబం మృత్యువాత పడింది. భార్యాభర్తతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే విగతజీవులయ్యారు. ఒకే ఇంట్లో ఐదుగురు చనిపోవడంతో గ్రామంలో తీవ్ర భయాందోళనను రేకెత్తించింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో భార్యాపిల్లలను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. అయితే, ఈ దారుణానికి భర్త ఎందుకు ఒడిగట్టాడనే విషయం ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

***ఏం జరిగిందంటే..***

గ్రామానికి చెందిన రోజ్ అలీ, షహనాజ్ దంపతులకు, ఇద్దరు కూతుళ్లు, ఓ కొడుకు ఉన్నారు. రోజ్ అలీ కుటుంబంతో కలిసి ముంబైలో ఉంటున్నాడు. సోదరికి పెళ్లి కుదరడంతో రోజ్ అలీ భార్యాపిల్లలతో కలిసి ఐదు రోజుల క్రితం గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం 8 గంటలు దాటుతున్నా రోజ్ అలీ కుటుంబం తలుపులు తెరవకపోవడంతో మిగతా కుటుంబ సభ్యులు తలుపు తట్టారు. అయినా ఉపయోగం లేకపోవడంతో గ్రామస్థుల సాయంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు.గది లోపల రోజ్ అలీ భార్యాపిల్లలు రక్తపు మడుగులో పడి ఉండగా.. అలీ ఉరివేసుకుని కన్పించాడు. కుటుంబంలో ఐదుగురూ చనిపోయారని గ్రామస్థులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులతో సహా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. భార్యాపిల్లలను చంపేసి రోజ్ అలీ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు వివరించారు. కుటుంబ కలహాల వల్లే రోజ్ అలీ ఈ దారుణానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.ఒ

# సజ్జనార్ పేరుతో ఫేక్ అకౌంట్

**రూ.20 వేలు పోగొట్టుకున్న స్నేహితుడు**

**సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా**

**ఆపదలో ఉన్నానంటూ స్నేహితులకు డబ్బు కోసం సందేశాలు**

**మోసగాళ్ల మాటలు నమ్మి రూ.20 వేలు పంపిన స్నేహితుడు**

**అలాంటి మెసేజ్‌లను నమ్మవద్దని ప్రజలకు సజ్జనార్ విజ్ఞప్తి**

**అనుమానాస్పద ఖాతాలను బ్లాక్ చేసి, 1930కి ఫిర్యాదు చేయాలని సూచన**

**నకిలీ ఖాతాలను తొలగించే పనిలో సైబర్ క్రైమ్ పోలీసులు**



సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాదు, ఉన్నతాధికారులను సైతం వదలడం లేదు. తాజాగా సీనియర్ ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేరుతో సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడ్డారు. ఆయన పేరుతో ఓ నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించి, ఆయన స్నేహితుడి నుంచి రూ.20,000 కాజేశారు. ఈ విషయాన్ని సజ్జనార్ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించి ప్రజలను అప్రమత్తం చేశారు.తన పేరుతో ఫేక్ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించిన మోసగాళ్లు, అందులో నుంచి తన స్నేహితులకు సందేశాలు పంపారని సజ్జనార్ తెలిపారు. తాను ఆపదలో ఉన్నానని, అత్యవసరంగా డబ్బు కావాలని కోరగా.. అది నిజమేనని నమ్మిన ఓ స్నేహితుడు రూ.20,000 వారి ఖాతాకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తన అధికారిక ఖాతా మినహా మిగిలినవన్నీ నకిలీవేనని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పలు కీలక సూచనలు చేశారు. తన పేరుతో గానీ, ఇతర ప్రముఖుల పేర్లతో గానీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వస్తే స్పందించవద్దని కోరారు. డబ్బులు పంపాలని వచ్చే సందేశాలను అసలు నమ్మవద్దని, ఒకవేళ అలాంటివి వస్తే ముందుగా సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు వస్తే వెంటనే బ్లాక్ చేసి, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెటా సహకారంతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఈ నకిలీ ఖాతాలను తొలగించే పనిలో ఉన్నారని ఆయన వివరించారు.

# ఓర్నాయనో.. పసుపు ఎక్కువగా తీసుకుంటే ఆ పార్ట్ దెబ్బతింటుందంట..



సహజమైన వస్తువులు ఎల్లప్పుడూ ప్రయోజనకరంగా ఉండాల్సిన అవసరం లేదు.. ముఖ్యంగా వాటిని అధికంగా లేదా వైద్యుల సలహా లేకుండా తీసుకున్నప్పుడు.. ఆరోగ్యానికి మరింత ప్రమాదకరంగా మారతాయి.. ఒక్కోసారి ప్రాణాంతకంగా కూడా కావొచ్చు.. ఇటీవల, ఇలాంటి కేసు వెలుగులోకి వచ్చింది.. ఇది సప్లిమెంట్ తీసుకునే వారు మరింత జాగ్రత్తగా.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తోంది.. ఇప్పుడు దాని గురించి తెలుసుకుందాం. ఇటీవల అమెరికా నుంచి ఒక షాకింగ్ న్యూస్ వచ్చింది.. అందులో 57 ఏళ్ల మహిళ పసుపు సప్లిమెంట్లు తీసుకోవడం వల్లే కాలేయం దెబ్బతింది. ఆ మహిళ వాపు, ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడానికి రోజూ పసుపు మాత్రలు తీసుకోవడం ప్రారంభించింది. అలాంటి పరిస్థితిలో, కొన్ని వారాల్లో ఆమె ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది. ఆమె ముఖం పాలిపోయింది, మూత్రం రంగు నల్లగా మారింది.. అలసట, నీరసం కొనసాగింది. పరీక్షించినప్పుడు, ఆమె కాలేయ ఎంజైమ్‌లు సాధారణం కంటే 60 రెట్లు ఎక్కువగా ఉన్నాయని తేలింది.. ఇది కాలేయ వైఫల్యానికి చాలా దగ్గరగా ఉన్న పరిస్థితి. వైద్యుల ప్రకారం, ఆ మహిళ సూచించిన మొత్తం కంటే చాలా ఎక్కువ మోతాదులో పసుపు సప్లిమెంట్ (టర్మరిక్) ను తీసుకుంది. ఇది ఆమె కాలేయంపై భారీ ప్రభావాన్ని చూపింది. చికిత్స తర్వాత, ఆ మహిళ పరిస్థితి మెరుగుపడింది.. కానీ ఈ సంఘటన సహజమైన వస్తువులు పెద్ద పరిమాణంలో తీసుకుంటే హానికరం అనే హెచ్చరిక సంకేతం.. అని వైద్య నిపుణులు చెబుతున్నారు. పసుపులో ఉండే క్రియాశీల పదార్థం కర్కుమిన్ శరీరంలో మంటను తగ్గిస్తుంది.. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కానీ దీనిని సప్లిమెంట్‌గా పెద్ద మొత్తంలో తీసుకున్నప్పుడు, దాని ప్రభావం చాలా రెట్లు పెరుగుతుంది. శరీరం దానిని పూర్తిగా ప్రాసెస్ చేయలేకపోవడానికి ఇదే కారణం.. ఇది నేరుగా కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. కర్కుమిన్ అధిక మోతాదు కాలేయ కణాలను దెబ్బతీస్తుంది. హెపటైటిస్ వంటి పరిస్థితులకు కూడా కారణమవుతుంది. న్యూస్ ప్రకారం.. ఈ సందర్భంలో, ఆ మహిళ రోజుకు దాదాపు 2,250 మిల్లీగ్రాముల పసుపు సప్లిమెంట్లను తీసుకుంటోంది. ఇది సురక్షితమైన మొత్తానికి రెండు రెట్లు ఎక్కువ. దీని వలన ఆమె కాలేయ ఎంజైమ్‌లు గణనీయంగా పెరిగాయి.. అనంతరం ఆమె పరిస్థితి దిగజారడంతో ఆ మహిళను ఆసుపత్రిలో చేర్చాల్సి వచ్చింది. సాధారణ ఆహారంలో పసుపు పరిమాణం తక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రభావం నెమ్మదిగా, సురక్షితంగా ఉంటుంది.. కానీ సాంద్రీకృత సప్లిమెంట్లు అవయవాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి, ముఖ్యంగా వైద్యుడి సలహా లేకుండా తీసుకుంటే మరింత ప్రమాదకరం కావొచ్చు.

### ఎంత పసుపు తినడం సరైనది?

పసుపు భారతీయ వంటకాల్లో ముఖ్యమైన భాగం.. సాధారణంగా శరీరానికి హాని కలిగించదు. కానీ సప్లిమెంట్ల విషయానికి వస్తే, దాని పరిమాణం గురించి జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. హార్వర్డ్ హెల్త్, అనేక ఇతర ఆరోగ్య పరిశోధన సంస్థల ప్రకారం.. కర్కుమిన్ మొత్తం రోజుకు 500 నుండి 1,000 సురక్షితమైనదిగా పరిగణిస్తారు. ఈ మోతాదు కంటే ఎక్కువ తీసుకోవడం శరీరంపై, ముఖ్యంగా కాలేయం, మూత్రపిండాలు జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఆహారంలో పసుపును ఉపయోగించినప్పుడు, ఈ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.. కాబట్టి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ మార్కెట్లో వచ్చే సప్లిమెంట్లలో 90-95% వరకు కర్కుమిన్ కంటెంట్ ఉంటుంది.. కొన్నిసార్లు వాటిని నల్ల మిరియాలు లేదా ఇతర బయోఎన్‌హాన్సర్‌లతో ఇస్తారు.. దీని కారణంగా అవి శరీరంలో త్వరగా శోషించబడతాయి.. ఈ వేగం మరింత హానికరం కావచ్చు. కాబట్టి, పసుపును సప్లిమెంట్‌గా తీసుకునే ముందు, వైద్యుడిని సంప్రదించి తీసుకోండి.. అలాగే, లేబుల్‌పై పేర్కొన్న మోతాదును అనుసరించండి. ట్రెండ్‌ను చూడటం ద్వారా లేదా సోషల్ మీడియాలో చూడటం ద్వారా అవసరం లేకుండా ఎటువంటి మూలికా ఔషధాలను తీసుకోకండి.


### ఈ విషయాలను గుర్తుంచుకోండి

ఏదైనా సప్లిమెంట్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి. సప్లిమెంట్ లేబుల్‌పై జాబితా చేయబడిన పదార్థాలు పరిమాణాలను జాగ్రత్తగా చదవండి. పసుపును "పైపెరిన్" లేదా "నల్ల మిరియాల సారంతో" కలిపితే, దాని శోషణ సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది. అలాంటి సందర్భంలో మరింత జాగ్రత్తగా ఉండండి. కామెర్లు, అలసట, ఆకలి లేకపోవడం లేదా ముదురు మూత్రం వంటి లక్షణాలను మీరు గమనించినట్లయితే, వెంటనే మిమ్మల్ని మీరు తనిఖీ చేసుకోండి. ఇంట్లో తయారుచేసిన పసుపు సురక్షితమే, కానీ దానిని ఎక్కువగా తినకుండా ఉండండి. సోషల్ మీడియా ప్రభావంతో ఏదైనా సప్లిమెంట్ తీసుకోవడం ప్రారంభించవద్దు.. ఇది హానికరం కావొచ్చు.

## జైపూర్‌లోని ఈ 5 సరస్సులు హృదయాలను

# ఆకట్టుకుంటాయి.. కచ్చితంగా చూడాలి..




రాజస్థాన్ రాజధానిగా జైపూర్ చారిత్రక మైలురాళ్ళు, మార్కెట్ కార్యకలాపాలు, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందింది. జైపూర్ పట్టణ ఆకర్షణల్లో అద్భుతమైన సహజ ప్రకృతితో ఆకట్టుకుంటున్నాయి ఉప్పునీటి సరస్సులు. పక్షులను ఇష్టపడేవారికి ఇవి అనువైన ప్రదేశాలు. పక్షులను చూడటానికి జైపూర్ చుట్టూ ఉన్న ఉప్పునీటి సరస్సులు ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందాం..

సాంబార్ సరస్సు: జైపూర్‌కు నైరుతి దిశలో దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాంబార్ సరస్సు భారతదేశంలోని అతిపెద్ద లోతట్టు ఉప్పునీటి సరస్సుగా ఉంది. అదే సమయంలో రామ్‌సర్ ప్రదేశంగా కూడా హెూదాను కలిగి ఉంది. శీతాకాలం సమయంలో వేలాది వలస పక్షులు ఈ 230 చదరపు కిలోమీటర్ల నిస్సారమైన తడి భూమిని తమ ప్రధాన నివాసంగా ఉపయోగిస్తాయి. వివిధ రకాల బాతులు సరస్సులో ఫ్లెమింగోలు, పెలికాన్లు, స్పూన్‌బిల్స్, అవోసెట్‌లు ఆకట్టుకుంటాయి. పక్షి పరిశీలకులు గులాబీ రంగు ఫ్లెమింగోలను చూసి ఆనందిస్తారు. బహుళ శాశ్వత పక్షి జాతులు సాంబార్ సరస్సులో నివసిస్తాయి. ఇందులో భారతీయ నెమలి, నల్ల రెక్కల స్టిల్ట్‌లు, కార్మోరెంట్‌లు ఉన్నాయి.

దిడ్వానా సరస్సు: రాజస్థాన్‌లోని జైపూర్ నుండి 150 కిలోమీటర్ల దూరంలో ప్రముఖ ఉప్పునీటి దిడ్వానా సరస్సు ఉంది. సాండ్‌పైపర్‌లు, టెర్న్‌లు, గల్స్ వంటి అనేక జాతుల పక్షులు ఈ సరస్సును నివాసంగా ఉంది. ప్రతి సంవత్సరం అనేక పక్షులు మధ్య ఆసియా, సైబీరియా వైపు వలస వెళ్ళేటప్పుడు దిడ్వానా సరస్సును తమ విశ్రాంతి కేంద్రంగా చేసుకుంటాయి. ఈ ప్రదేశం సుదూర స్థానం కారణంగా జనసమూహం తక్కువగా ఉంటుంది. ఇది తీవ్రమైన వన్యప్రాణుల పరిశీలకులకు ప్రత్యేకమైన పక్షుల వీక్షణ క్షణాలను అందిస్తుంది.

పచ్‌పద్ర సరస్సు: జైపూర్‌కు పశ్చిమాన దాదాపు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న పచ్‌పద్ర సరస్సు ఉప్పునీటి లక్షణాలను కలిగి ఉండటం వలన చాలామందికి తెలియదు. ఈ సుదూర సరస్సు వద్ద అపారమైన వైవిధ్యం కలిగిన పక్షి జాతులు నివసిస్తాయి. సందర్శకులు ఈ ప్రదేశంలో కింగ్‌ఫిషర్‌లతో పాటు హెరాన్‌లు, ఎగ్రెట్‌లతో పాటు పెయింట్ చేసిన కొంగలను చూడవచ్చు. ఈ సరస్సు ఫోటోగ్రాఫర్‌లను, వాతావరణాన్ని కోరుకొనేవారికి అనువైన ప్రదేశం.

లాల్ సాగర్ సరస్సు: నాగౌర్ సమీపంలోని లాల్ సాగర్ సరస్సు అతి తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఇది పక్షుల పరిశీలనకు ఉత్తేజకరమైన ప్రదేశంగా ఉంది. స్థానిక, వలస పక్షులకు ఈ ఉప్పునీటి సరస్సు నివాస స్థలంగా ఉంది. క్రేన్, ఐబిస్, లాప్వింగ్ పక్షి సందర్శకులను ఈ ప్రదేశానికి ఆకర్షిస్తుంది. ఎడారి వాతావరణం సందర్శకులకు అనువైన ప్రదేశం.

కియోలాడియో నేషనల్ పార్క్ (భరత్‌పూర్): జైపూర్ నుంచి సుమారు 180 కిలోమీటర్లు దూరంలో ఉన్న కియోలాడియో నేషనల్ పార్క్ ప్రపంచవ్యాప్తంగా పక్షి అభయారణ్యంగా ఖ్యాతి పొందింది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం హెూదాను అందుకుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా పక్షి అభిమానులను ఆకర్షిస్తుంది. అరుదైన సైబీరియన్ క్రేన్ సహా లెక్కలేనన్ని పక్షి జాతులు ఈ ప్రదేశంలో విశ్రాంతి తీసుకోవడానికి ఆగుతాయి. ఉద్యానవనంలోని విభిన్న పర్యావరణ మండలాలు, గడ్డి భూములు, అడవులతో సహా చిత్తడి నేలలు 370 కంటే ఎక్కువ విభిన్న జాతుల పక్షులతో ఆకట్టుకుంది.

## వాకింగ్ ఎప్పుడు చేయాలి..? భోజనానికి ముందా..

# తర్వాతా.. నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



వాకింగ్ మన హెల్త్ కి ఎంత బెనిఫిట్ అనేది అందరికీ తెలుసు. ఇది ఒక పవర్ ఫుల్ వ్యాయామం.. గుండెకు మంచిది, స్ట్రెస్ తగ్గిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాలా పెద్దది. అయితే చాలా మందికి వచ్చే బిగ్గెస్ట్ డౌట్ ఏంటంటే.. అసలు ఈ వాకింగ్ ను ఎప్పుడు చేయాలి..? ఖాళీ కడుపుతో వాకింగ్ చేయాలా..? ఈ కన్ఫ్యూజన్ చాలా మందిలో ఉంటుంది.లేక భోజనం తర్వాత చేయాలా..? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఖాళీ కడుపుతో వాకింగ్**

ఉదయాన్నే నిద్రలేవగానే ఖాళీ కడుపుతో కాసేపు వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగి శక్తిగా మారుతుంది. దీన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. దీనివల్ల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. ఉదయపు వాకింగ్ మనసుకి ప్రశాంతతను ఇస్తుంది. భోజనానికి ముందు వాకింగ్ చేసే వారికి ఆకలి నియంత్రణ సులభం అవుతుంది. దీంతో ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది.

**మానసిక ఆరోగ్యం**

వాకింగ్ మెదడును చురుకుగా ఉంచుతుంది. హార్మోన్లు సమతుల్యం అవుతాయి. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనానికి ముందు కాసేపు వాకింగ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. పని చేసే వారికి ఇది మంచి మానసిక విశ్రాంతినిస్తుంది.

**భోజనం తర్వాత వాకింగ్**

ప్రాచీన ఆచారాల ప్రకారం.. భోజనం చేశాక కొద్దిసేపు నెమ్మదిగా వాకింగ్ చేయడం జీర్ణక్రియకు మంచిది. ఆధునిక సైన్సు కూడా ఇదే చెబుతోంది. భోజనం చేసిన 15 నిమిషాల్లోపు వాకింగ్ చేయడం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

**గ్లూకోజ్ నియంత్రణకు వాకింగ్**

మీరు వేగంగా నడవకపోయినా.. భోజనం చేశాక చేసే వాకింగ్ కండరాలకు ఆహారంలోని గ్లూకోజ్ ను త్వరగా ఉపయోగించుకునేలా చేస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ప్రత్యేకంగా రాత్రిపూట డిన్నర్ తర్వాత కాసేపు నడవడం మంచి నిద్రకు సహాయపడుతుంది.

**జీర్ణక్రియ వేగవంతం**

భోజనం తర్వాత వాకింగ్ చేయడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, బరువుగా అనిపించడం లాంటి సమస్యలను తగ్గిస్తుంది.అయితే వేగంగా వాకింగ్ చేయడం మాత్రం ఇబ్బందిగా మారవచ్చు.

**సమయం కాదు.. క్రమశిక్షణే ముఖ్యం**

ప్రతి రోజు ఒకే సమయంలో వాకింగ్ చేయడం కంటే.. క్రమం తప్పకుండా వాకింగ్ చేయడమే ముఖ్యమని గుర్తుంచుకోండి. ఉదయం వాకింగ్ వల్ల కొవ్వు తగ్గుతుంది. దీని వల్ల శరీరానికి ఎక్కువ శ్రమ లేకుండానే మంచి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

**మార్నింగ్ వర్సెస్ నైట్ వాకింగ్**


ఉదయాన్నే సూర్యరశ్మిలో వాకింగ్ చేయడం వల్ల శరీరంలో మెలటోనిన్ స్థాయి సమతుల్యం అవుతుంది. ఇది రాత్రిపూట మంచి నిద్రకు సహాయపడుతుంది.

**డయాబెటిస్, ఉన్నవారికి మేలు**

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్నవారు భోజనం తర్వాత కాసేపు వాకింగ్ చేసినప్పుడు రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు సమతుల్యంగా ఉండే అవకాశం ఉంది ఉదయం అయినా, భోజనం తర్వాత అయినా..

## నిద్రపోయే ముందు ఇలా చేస్తే కష్టమే..

# డేంజర్ జోన్‌లోకి జారుకున్నట్లే భయ్యే..



ఆయుర్వేదం ప్రకారం, నిద్రపోయే అరగంట ముందు పాలు తాగడం చాలా మంచిది. ఈ సమయంలో శరీరం ప్రశాంతంగా ఉండటం ప్రారంభమవుతుంది. పాలలోని పోషకాలు మరింత సమర్థవంతంగా గ్రహించబడతాయి. పాలు ప్రతీరోజూ తాగడం చాలా మందికి అలవాటు. ఇందులో ప్రోటీన్, కాల్షియం, వివిధ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. కాబట్టి, దీనిని క్రమం తప్పకుండా తాగాలని చెబుతుంటారు. ఆయుర్వేదం ప్రకారం, ఆవు పాలు వాత, పిత్త దోషాలను సమతుల్యం చేస్తాయి. తద్వారా బలం, శక్తి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కానీ, గరిష్ట ప్రయోజనాలను పొందడానికి మీరు ఎప్పుడు పాలు తాగాలి? అనే విషయం తెలుసుకుందాం..

### రాత్రిపూట పాలు తాగవచ్చా?

ఆయుర్వేదం ప్రకారం, నిద్రపోయే అరగంట ముందు పాలు తాగడం మంచిది. ఈ సమయంలో శరీరం ప్రశాంతంగా ఉండటం ప్రారంభమవుతుంది. పాలలోని పోషకాలు మరింత సమర్థవంతంగా గ్రహించబడతాయి. పాలలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. సౌకర్యవంతమైన నిద్రను ప్రోత్సహించడంలో సహాయం చేస్తుంది. రాత్రిపూట ఒక గ్లాసు పాలు తాగడం వల్ల మీ ఆరోగ్యానికి మేలు జరుగుతుందనడంలో సందేహం లేదు. కానీ, కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ గోరువెచ్చని పాలు తాగితే చాలా మంచిది. అలాగే, మరిన్ని ప్రయోజనాలను పొందడానికి మీరు పసుపు, ఏలకులు లేదా అల్లం జోడించవచ్చు. పాలు తాగే ముందు లేదా ఈ విషయాలను తప్పక గుర్తుంచుకోవాలి. ఉప్పు పదార్థాలు, తేనె, సిట్రస్ పండ్లు లాంటి వాటికి దూరంగా ఉండాలి. వీటితో కలిపి పాలను తీసుకోవడం వల్ల ఇబ్బంది పడాల్సి ఉంది.

### ఎవరు జాగ్రత్తగా ఉండాలి?

జీర్ణక్రియ సరిగా లేకపోవడం లేదా తరచుగా జలుబు, దగ్గు ఉన్నవారు చల్లని పాలు తాగకూడదు. ఈ చిట్కాలు కేవలం అవగాహన కల్పించడానికి మాత్రమే అందించాం. సోషల్ మీడియాలో లభించిన సమాచారం మేరకు వీటిని అందించాం. వీటిని పాటించే ముందు ఖచ్చితంగా వైద్యుడి సలహాలు తీసుకోవాలి.

## బీ అలెర్ట్.. వర్షాకాలంలో మీరు ఈ తప్పులు

# చేస్తున్నారా..? జబ్బులు వస్తాయి జాగ్రత్త..!



వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చిటపట చినుకులు, చల్లని వాతావరణం భలే ఉంటాయి. కానీ ఈ కూల్ కూల్ సీజన్ లో ఆరోగ్యం విషయంలో మాత్రం అసలు కాంప్రమైజ్ అవ్వకూడదు. ముఖ్యంగా మనం తినే ఆహారం, అందులోనూ కూరగాయల విషయంలో పక్కా ప్లానింగ్ ఉండాలి. ఈ సీజన్ లో కొన్ని కూరగాయలు మనకు హెల్త్ రిస్క్ లు తెచ్చే ఛాన్స్ ఉంటుంది. ఎలాంటి కూరగాయలకు దూరంగా ఉండాలి, వాటిని ఎలా క్లీన్ చేయాలి, ఎలా వండుకోవాలి అనే విషయాలు డీటెయిల్డ్ గా తెలుసుకుందాం. వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహారం విషయంలో మరింత శ్రద్ధ వహించాలి. ఈ కాలంలో కొన్ని కూరగాయలపై బాక్టీరియా, ఫంగస్, క్రిములు ఎక్కువగా వృద్ధి చెందుతాయి. వాటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్ వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు కురుస్తున్నప్పుడు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని రకాల కూరగాయలను తినకుండా ఉండటం మంచిది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆకుకూరలు

పాలకూర, మునగాకు, చుక్కకూర, క్యాబేజీ లాంటి ఆకుకూరలు మామూలుగా ఆరోగ్యానికి మంచివి. కానీ వర్షాకాలంలో ఇవి తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పెరుగుతాయి. వర్షపు నీరు, తడి నేల వల్ల వాటిపై క్రిములు, సూక్ష్మజీవులు, పరాన్నజీవులు పేరుకుపోతాయి. మామూలు నీటితో కడిగినా ఇవి పూర్తిగా పోవడం కష్టం. పచ్చిగా లేదా సరిగ్గా శుభ్రం చేయకుండా తింటే జీర్ణ సమస్యలు వస్తాయి.

### కాలీఫ్లవర్, బ్రోకలీ

కాలీఫ్లవర్, బ్రోకలీ నిర్మాణంలో చిన్న చిన్న రంధ్రాలుంటాయి. వాటిలో వర్షపు తేమ నిలిచిపోయే అవకాశం ఎక్కువ. అలాంటి తేమ ఉన్న చోట పురుగులు, క్రిములు, బ్యాక్టీరియా నివసిస్తాయి. సరిగ్గా శుభ్రం చేయకుండా తింటే అజీర్తి కలగవచ్చు. అందుకే వీటిని తినే ముందు ఉప్పు నీటిలో నానబెట్టి బాగా ఉడికించడం అవసరం.

### పచ్చి కూరగాయలు

వర్షకాలంలో దోసకాయ, టమాటా, ముల్లంగి లాంటి తేమ ఎక్కువగా ఉండే కూరగాయలను పచ్చిగా తినడం మంచిది కాదు. ఈ కాలంలో సలాడ్ ల రూపంలో పచ్చి కూరగాయలు తినడం వల్ల అజీర్ణం, విరేచనాలు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అందుకే వీటిని కొద్దిగా ఆవిరిపై ఉడికించడం లేదా మరిగించి తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

### సీజనల్ కూరగాయలే మేలు


వర్షాకాలంలో మన ప్రాంతంలో కాలానికి తగ్గట్టు లభించే కూరగాయలను వాడటం చాలా మంచిది. ఉదాహరణకు సొరకాయ, కాకరకాయ, బీరకాయ లాంటి కూరగాయలు తేలికగా జీర్ణమవుతాయి. శుభ్రపరచడం కూడా సులభం. వీటిని త్వరగా వండుకోవచ్చు కాబట్టి శరీరంపై ఒత్తిడి తక్కువగా ఉంటుంది. వీటిలో తేమ తక్కువగా ఉంటుంది కనుక క్రిముల ముప్పు కూడా తక్కువ.

### కూరగాయల శుభ్రత

తినే ముందు ప్రతి కూరగాయను చాలా సార్లు నీటితో కడగాలి. ఒకసారి కడిగిన తర్వాత ఉప్పు కలిపిన నీటిలో 10 నుంచి 15 నిమిషాలు నానబెట్టడం వల్ల సూక్ష్మజీవులు తొలగిపోతాయి. ఇలాంటి కూరగాయలను మరిగించడం లేదా ఆవిరిపై ఉడికించడమే ఉత్తమం. పచ్చిగా తినే అలవాటు మానేయడం ఆరోగ్యానికి మంచిది. వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే.. తినే కూరగాయల ఎంపిక, శుభ్రత, వండే పద్ధతిపై శ్రద్ధ పెట్టాలి. కాలానుగుణంగా, తక్కువ తేమ ఉన్న కూరగాయలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు.

## అమృతం కన్నా పవర్‌ఫుల్.. రోజూ గ్లాస్

# తాగారంటే, బండరాళ్లయినా కరగాల్సిందే..



రోజును ఎల్లప్పుడూ టీ, కాఫీకి బదులుగా నీటితో ప్రారంభించాలి. ముఖ్యంగా ఎవరైతే మూత్రపిండాల సమస్యలను ఎదుర్కొంటున్నారో.. వారు తప్పకుండా ఉదయం ఖాళీ కడుపుతో ఈ 5 సహజ పానీయాలు తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మన శరీరంలో మూత్రపిండాలు (కిడ్నీలు) ఒక ముఖ్యమైన ఫిల్టర్ల వలె పనిచేస్తాయి. రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థాలను, అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకు పంపడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, మారిన జీవనశైలి, సరైన నీరు తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల మూత్రపిండాల్లో చిన్న చిన్న రాళ్లు ఏర్పడటం సాధారణ సమస్యగా మారింది.

1. నిమ్మకాయ నీరు: నిమ్మకాయలో ఉండే సిట్రిక్ యాసిడ్ మూత్రంలో ఉండే కాల్షియం స్ఫటికాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ప్రతిరోజూ ఉదయం గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ పిండి తాగడం వల్ల రాళ్లు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి. ఇప్పటికే ఉన్న రాళ్లు క్రమంగా కరిగి బయటకు వస్తాయి.

2. సెలెరీ నీరు: సెలెరీ మూత్రపిండాలకు సహజమైన డీటాక్స్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించే మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. ఒక టీస్పూన్ సెలెరీని రాత్రిపూట నీటిలో నానబెట్టి, ఉదయం వడకట్టిన తర్వాత తాగాలి. ఈ పానీయం మూత్రపిండాల్లో రాళ్లను తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

3. కొబ్బరి నీళ్లు: కొబ్బరి నీళ్ళు ఎలక్ట్రోలైట్లతో సమృద్ధిగా ఉంటాయి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతాయి. ఇది మూత్ర పరిమాణాన్ని పెంచుతుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ళు, ఇతర విష పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వారానికి 3%-%4 సార్లు కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంటాయి.

4. పాలకూర, కొత్తిమీర నీరు: కొత్తిమీర, పాలకూర రెండింటిలోనూ నిర్విషీకరణ లక్షణాలు ఉన్నాయి. వాటిని మరిగించి, నీటిని వడకట్టి, చల్లబరిచిన తర్వాత తాగాలి. ఈ పానీయం మూత్రపిండాలను శుభ్రపరుస్తుంది. మూత్రం ద్వారా రాళ్లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

5. పసుపు నీరు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, డీటాక్సిఫైయింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ప్రతి ఉదయం గోరువెచ్చని పసుపు నీటిని తాగడం వల్ల మూత్రపిండాల వాపు తగ్గుతుంది. శరీరం నుంచి విషాన్ని తొలగిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల ప్రారంభ లక్షణాలలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది


# రికార్డు కనిష్టాలకు ద్రవ్యోల్బణ గణాంకాలు.. ఈసారి వడ్డీరేట్లకు కోతలే!




వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం మునుపెన్నడూలేని స్థాయికి తగ్గింది. గత నెలలో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని సూచిస్తూ 0.25 శాతానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో తాజాగా టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత హోల్‌సేల్ ద్రవ్యోల్బణం కూడా 27 నెలల కనిష్ఠాన్ని తాకుతూ అక్టోబర్‌లో మైనస్ 1.21 శాతానికి దిగింది. రాబోయే ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ రెపోరేటును తగ్గిస్తుందన్న అంచనాలు వినియోగదారుల ద్రవ్యోల్బణంమునుపెన్నడూలేని స్థాయికి తగ్గింది. గత నెలలో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని సూచిస్తూ 0.25 శాతానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో తాజాగా టోకు ధరల సూచీ (%ప్రౌ×%) ఆధారిత హోల్‌సేల్ ద్రవ్యోల్బణం కూడా 27 నెలల కనిష్ఠాన్ని తాకుతూ అక్టోబర్‌లో మైనస్ 1.21 శాతానికి దిగింది. దీంతో ఇప్పుడు రాబోయే ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ఆఫ్ఇండియా కీలక వడ్డీరేట్లకుతప్పకకోత తలుపెడుతుందన్న అంచనా లు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. వచ్చేనెలడిసెంబర్‌లోఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతివిధానసమీక్ష జరుగను న్నది. దాంతో ఈసారి రెపోరేటును పావు శాతం నుంచి అర శాతం మేరకుసెంట్రల్‌బ్యాంక్‌తగ్గించే అవకాశాలే ఎక్కువన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రెపోరేటును ఆర్బీఐ1శాతం(100బేసిస్ పాయింట్లు) తగ్గించింది. అయితే గత రెండు ద్రవ్యసమీక్షల్లో రేట్ల కోతలకు రిజర్వ్ బ్యాంక్ దూరంగానే ఉంటూ వస్తున్నది. దీంతో ఈసారి కోత ఖాయమనే అత్యధికులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ఆర్బీఐ రెపోరేటు 5.50 శాతంగా ఉన్న సంగతి విదితమే.ధరలు కిందకే..ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యోల్బణం గణాంకాలు ఆర్బీఐ అంచనాలకు దిగువనే ఉంటాయని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈసారి 2.6 శాతంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. అయితే ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2 శాతానికే పరిమితం కావచ్చని ఎకనామిస్టులు అంటున్నారు. ఈ క్రమంలోనే ఈసారి వర్షాలు దేశవ్యాప్తంగా సమృద్ధిగానే కురిశాయని, దాంతో పంటల దిగుబడి ఆశించిన స్థాయిలోనే ఉంటుందని, ఆహార ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు, అంతర్జాతీయ మార్కెట్‌లో దిగొస్తున్న ముడి చమురు ధరలు వంటివి ఇందుకు దోహదం చేయగలవని వారు పేర్కొంటున్నారు. గత ఏడాదిదాకా ద్రవ్యోల్బణం అదుపే ధ్యేయంగా ఆర్బీఐ వడ్డీరేట్లను సవరిస్తూపోయిన విషయం తెలిసిందే.అయితే ఆర్బీఐకి కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా వచ్చిన దగ్గర్నుంచి అంతా సర్దుకున్నది. ఈ క్రమంలోనే వరుస ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును తగ్గించేశారు. కానీ బ్యాంకర్లు (రుణదాతలు) ఈ ప్రయోజనాన్ని రుణగ్రహీతలకు ఆ స్థాయిలో అందివ్వడం లేదంటూ వాపోయింది. దీంతో తర్వాతి ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్ల కోతలకు బదులుగా.. మార్కెట్‌లో రుణలభ్యత పెరిగేందుకు ఇతర సాధనాలను ఆర్బీఐ వినియోగించింది. అయితే అంతర్జాతీయ పరిణామాలతో దేశ జీడీపీ వృద్ధిరేటు రిస్క్‌లో పడే వీలుందన్న సంకేతాలు వస్తున్నాయిప్పుడు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 3-5 తేదీల్లో జరిగే ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తప్పక రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల నుంచి 50 బేసిస్ పాయింట్ల వరకు తగ్గిస్తుందన్న అంచనాలు నెలకొన్నాయి. తద్వారా కొనుగోలు సామర్థ్యాన్ని పెంచి, మార్కెట్‌కు నూతనోత్సాహం అందిస్తుందన్న అభిప్రాయాలున్నాయి.01తగ్గనున్న ఈఎంఐల భారం ఏడాది ఆరంభంతో పోల్చితే ఇప్పుడు బ్యాంక్ రుణాలపై వడ్డీరేట్లు తక్కువగా ఉన్నాయి. వచ్చే ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ రెపోరేటును తగ్గిస్తే ఇంకా తగ్గనున్నాయి. దీంతో రుణగ్రహీతలపై ఈఎంఐల భారం మరింత దిగిరానున్నది. ఇదే జరిగితే వాహన, గృహ, కన్స్యూమర్ గూడ్స్ తదితర రంగాలకు గొప్ప ఉత్సాహమేనని చెప్పవచ్చు. ఆయా ప్రధాన రంగాలతోపాటు, వాటి అనుబంధ రంగాల్లోనూ ఉత్పత్తి, వినిమయం పెరుగుతాయని వ్యాపారులు చెప్తున్నారు. దీనివల్ల ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని, అంతిమంగా దేశ ఆర్థిక వృద్ధిరేటు పరుగులు పెట్టగలదని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. అలాగే ఈసారి రెపోరేటుకు ఆర్బీఐ కోత పెడితే.. బ్యాంకులు కూడా ఆ మేరకు తగ్గించేలా ఆర్బీఐ చర్యలు తీసుకోవాలని, దానివల్ల ఇంకా సత్ఫలితాలుంటాయని ఇండస్ట్రీ వర్గాలు సూచిస్తున్నాయి. రిటైల్ రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే అమ్మకాలు పెరుగుతాయని చెప్తున్నారు.

## నష్టాల నుంచి లాభాల్లోకి..
## తీవ్ర ఊగిసలాటలో సూచీలు దేశీయ స్టాక్ మార్కెటు

వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, టెలికాం రంగ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుతో సూచీలు కోలుకున్నాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు ముందుకు నడిపించాయి. శీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, టెలికాం రంగ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుతో సూచీలు కోలుకున్నాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు ముందుకు నడిపించాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ సర్కార్ విజయభేరీ మోగించినప్పటికీ సూచీలపై ఎలాంటి ప్రభావం చూపించలేదు. ఇంట్రాడేలో 450 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ చివరకు వారాంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 84.11 పాయింట్లు అందుకొని 84,562.78 పాయింట్లకు చేరుకున్నది. మరో సూచీ నిఫ్టీ 30.90 పాయింట్లు అందుకొని 25,910 వద్ద స్థిరపడింది. ధరల సూచీ భారీగా తగ్గడంతో రిజర్వుబ్యాంక్ ద్రవ్య పరపతి సమీక్షతోపాటు అమెరికా ఫెడ్ సమావేశాలుజరుగుతుండటంతో మదుపరులువేచిచూసేధోరణి అవలంభిం చినట్టు దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.నేటి సూచీల్లో ఎటర్నల్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మాస్యూటికల్స్, ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, హెచ్‌యూఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ,పవర్‌గ్రిడ్,టాటామోటర్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ,ఇన్ఫోసిస్,టాటామోటర్స్ ప్యాసింజర్ వాహనాలు, టాటా స్టీల్, ఐసీఐసీఐ అల్ట్రాటెక్ సిమెంట్, మారుతి సుజుకీ, ఎల్అండ్‌టీ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా టెలికమ్యూనికేషన్, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్, యుటిలిటీస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లు మదుపరులను ఆకట్టుకున్నాయి. మరోవైపు, ఐటీ, టెక్నాలజీ, కమోడిటీస్, ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లు నష్టపోయాయి. మొత్తంమీద ఈ వారంలో సెన్సెక్స్ 1,346.5 లేదా 1.61 శాతం, నిఫ్టీ 417.75 పాయింట్లు లేదా 1.64 శాతం లాభపడింది.




## మీకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టమా ఈ క్రెడిట్ కార్డ్స్‌తో ఫ్లైట్స్ హోటెల్ బుకింగ్స్‌పై భారీ డిస్కౌంట్స్‌విహారయాత్రలు, ప్రయాణాలు




చేసేవారి కోసం స్పెషల్ క్రెడిట్ కార్డ్స్?- ఇవి ఉంటే మీకు భారీగా డబ్బులు ఆదా కావడం గ్యారెంటీ!మీకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టమా ఇందుకోసం మీరు పెద్ద బడ్జెట్ వేసుకున్నారా అయితే ఇది మీ కోసమే. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న కొన్ని క్రెడిట్ కార్డులు వాడితే చాలు. మీ బడ్జెట్‌లో ఏకంగా 25 శాతం తగ్గితుంది. సూపర్ కదా!విహారయాత్రలు చేసేవారికి, తరచుగా ప్రయాణాలు చేసేవారి కోసం ప్రస్తుతం మార్కెట్లో చాలానే క్రెడిట్ కార్డులు ఉన్నాయి. వాటిలో 5 బెస్ట్ తెలుసుకుందాం. 1.ఐసీఐసీఐ బ్యాంక్ కార్డుదారులు జాయినింగ్ ఫీజు చెల్లించిన తర్వాత రూ.1000 విలువ చేసే మేక్‌మైట్రిప్ వోచర్ ఇస్తారు. దీనిని ఒక ఏడాదిలోపు ఎప్పుడైనా వాడుకోవచ్చు. అలాగేవార్షిక రుసుము చెల్లించిన తరువాత ఇలాంటి దే మరో వోచర్ అందిస్తారు. దానిపై కూడా బోలెడుఆఫర్లుఉంటాయి.ఈ క్రెడిట కార్డు ఉపయోగించి ఈజీమైట్రి ప్ ద్వారాఫ్లైట్?టికెట్స్‌బుక్ చేసుకుంటే, మీకు ఏకంగా 10 శా తం ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ లభిస్తుంది. హోటల్ బుకింగ్స్‌పై 20 శాతం తక్షణ తగ్గింపు ఉంటుంది. ఇక అంతర్జాతీయ లావాదేవీల విషయానికి వస్తే కేవలం 0.99 శాతం ఫారెక్స్ మార్కప్ మాత్రమే ఉంటుంది.2. హెచ్?డీఎఫ్‌సీ బ్యాంక్ 6ఈ రివార్డ్స్ ఎక్స్‌ఎల్ ఇండిగో క్రెడిట్ కార్డ్ : ఇది ఒక కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు. ఈ కార్డు ఉయోగించి వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా ఇండిగో ఫ్లైట్‌టికెట్స్ బుక్ చేస్తే 6ఈ రివార్డుగా 5 శాతం తిరిగి వస్తుంది. అంతేకాదు అకోర్ హోటల్ స్టేకు సంబంధించి రూ.5,000 విలువైన ఓ ఓచర్ లభిస్తుంది3. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ప్లాటినమ్ ట్రావెల్ క్రెడెట్ కార్డు : ఈ కార్డుతో ఒక ఏడాదిలోపు రూ.1.9 లక్షలు ఖర్చు చేస్తే 15,000 మెంబర్‌షిప్ రివార్డ్ పాయింట్స్ లభిస్తాయి. వీటిని ప్లాటినమ్ ట్రావెల్ కలెక్షన్ లేదా అమెక్స్ ట్రావెల్ ఆన్‌లైన్‌లో రిడీమ్ చేసుకోవచ్చు. ఒక వేళ మీరు ఈ కార్డుతో ఒక ఏడాదిలో రూ.4 లక్షలు ఖర్చు చేస్తే, మీకు 25,000 మెంబర్‌షిప్ రివార్డ్ పాయింట్లు పొందుతారు.4. యాక్సిస్ బ్యాంక్ అట్లాస్ క్రెడిట్ కార్డు : ఈ కార్డు ఉపయోగించి ట్రావెల్ ఎడ్జ్ పోర్టల్‌లో విమానం టికెట్లు బుక్ చేస్తే ప్రతీ రూ.100కు 5 ఎడ్జ్ మైల్స్ లభిస్తాయి. వీటిని మీరు 1:1 నిష్పత్తిలో రిడీమ్ చేసుకోవచ్చు. అదే విధంగా మీరు ఈ కార్డుతో హోటల్ బుకింగ్స్ చేస్తే ప్రతీ రూ.100కు 2.5 ఎడ్జ్ మైల్స్ వస్తాయి.5. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇక్సిగో క్రెడిట్ కార్డ్ : ఈ కార్డు ఉన్నవారు ఇక్సిగో యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా విమానం టికెట్లు బుక్ చేసుకుంటే 10 శాతం డిస్కౌంట్ ఇస్తారు. అంతేకాదు హోటల్ బుకింగ్స్‌పై కూడా 10 శాతం డిస్కౌంట్ పొందవచ్చు.నోట్ : క్రెడిట్ కార్డులను అవసరమైన ఖర్చుల కోసమే ఉపయోగించాలి. కేవలం రివార్డులు, డిస్కౌంట్లు, ఆఫర్ల కోసం వాటిని విచ్చలవిడిగా వాడితే, అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ఈ ఆర్టికల్‌లో చెప్పిన అంశాలు కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇది మీరు గమనించాలి.

## షాకింగ్ రూల్ : 'సిబిల్' స్కోర్ తక్కువ ఉంటే ఉద్యోగం ఇవ్వరట- క్లారిటీ ఇచ్చిన కేంద్రం

'క్రెడిట్ స్కోర్', 'సిబిల్ స్కోర్' ఏమిటివి మన ఆర్థిక క్రమశిక్షణకు ఒక శాస్త్రీయ కొలమానమే 'క్రెడిట్ స్కోర్'. మనం ఎన్ని అప్పులు చేస్తున్నాం అప్పులను సరిగ్గా, సకాలంలో తీరుస్తున్నామా లేదా? క్రెడిట్ కార్డులను ఎలా వినియోగిస్తున్నాం అనే అంశాల ఆధారంగా మన క్రెడిట్ హిస్టరీ రూపొందుతుంది. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రెడిట్ బ్యూరోలు నమోదు చేస్తుంటాయి. మన దేశంలోని ప్రఖ్యాత క్రెడిట్ బ్యూరోలు 'ట్రాన్స్ యూనియన్ సిబిల్ ' ఎక్స్‌పీరియన ఈక్విఫ్యాక్స్ క్రిఫ్ హై మార్క్ వీటిలో 'సిబిల్' చాలా ఫేమస్. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సిబిల్ స్కోరునే ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటాయి. అందుకే ఇటీవలే పార్లమెంటు ప్రశ్నోత్తరాల్లోనూ 'క్రెడిట్ స్కోర్' అని కాకుండా 'సిబిల్ స్కోర్' అని ప్రస్తావించారు. క్రెడిట్ స్కోరు అనేది 300 నుంచి 900 వరకు ఉండే 3 అంకెల సంఖ్య. మన క్రెడిట్ హిస్టరీ బాగుంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు వస్తుంది. ఒకవేళ బాగా లేకుంటే తక్కువ క్రెడిట్ స్కోరు వస్తుంది. కాగా, సిబిల్, ఈక్విఫ్యాక్స్ అనేవి అమెరికా కంపెనీలు. ఎక్స్‌పీరియన్ అనేది ఐర్లాండ్ కంపెనీ. క్రిఫ్ హై మార్క్ కంపెనీ భారత్‌లోనే కనీసం 650 సిబిల్ స్కోర్ ఉండాలనే రూల్‌ను పెట్టిందని కేంద్రం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు చెప్పారు. అయితే, ఈ నిబంధనను 2024-25కు సంబంధించిన జాతీయ బ్యాంకుల ఉద్యోగ నియామక ప్రక్రియ నుంచి తొలగించామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు బ్యాంకు ఉద్యోగాలకు అప్లై చేసే సమయంలో అభ్యర్థులు సిబిల్ స్కోరును పొందుపర్చాల్సిన అవసరం లేదని పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. కానీ వారు బ్యాంకులో ఉద్యోగంలో చేరే సమయంలో క్రెడిట్ స్కోరును చూపించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థికి చెందిన సిబిల్ రికార్డు అప్‌డేటెడ్‌గా లేకుంటే, అతడు బ్యాంకు/ఆర్థిక సంస్థ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను పొందాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.బ్యాంకింగ్ జాబ్స్‌కు 'సిబిల్ స్కోర్' ఎందుకు?




## హోండా హార్నెట్ రీకాల్ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన



సీబీ1000 హార్నెట్ ఎస్‌పీ మోటర్‌సైకిల్‌ను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ బైకులో విడిభాగాల్లో సమస్య తలెత్తడంతో వెనక్కి పిలిపిస్తున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన సీబీ1000 హార్నెట్ ఎస్‌పీ మోటర్‌సైకిల్‌ను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ బైకులో విడిభాగాల్లో సమస్య తలెత్తడంతో వెనక్కి పిలిపిస్తున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించిందిప్రస్తుత సంవత్సరంలో తయారైన బైకులను మాత్రమే వెనక్కి పిలిపించి, సమస్య తలెత్తిన విడిభాగాలను తిరిగి ఉచితంగా బిగించి ఇవ్వనున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

## నష్టాల్లో జీవీకే పవర్ జీవీకే పవర్

GVK POWER & INFRASTRUCTURE

అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మళ్లీ నష్టాల్లోకి జారుకున్నది. సెప్టెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.1.21 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్నది. ఆదాయం తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది. జీవీకే పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మళ్లీ నష్టాల్లోకి జారుకున్నది. సెప్టెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.1.21 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్నది. ఆదాయం తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికానికిగాను సంస్థ రూ.811.19 కోట్ల లాభాన్ని గడించింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.412.80 కోట్ల నుంచి రూ.1.32 కోట్లకు పడిపోయింది.

## నాట్కో ప్రాఫిట్ డౌన్




ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన నాట్కో ఫార్మా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.517.9 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.676.5 కోట్ల లాభంతో పోలిస్తే 23.44 శాతం తగ్గింది. ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన నాట్కో ఫార్మా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.517.9 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.676.5 కోట్ల లాభంతో పోలిస్తే 23.44 శాతం తగ్గింది. ఆర్అండ్‌డీ ఖర్చులు అధికం కావడం, ఉద్యోగులకు బోనస్ చెల్లింపులు జరపడం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,371.1 కోట్ల నుంచి రూ.1,363 కోట్లకు పడిపోయింది.నిర్వహణ ఖర్చులు రూ.616.7 కోట్ల నుంచి రూ.848.30 కోట్లకు పెరిగినట్టు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.1.50 మధ్యంతర డివిడెండ్‌ను సంస్థ ప్రకటించింది.

## వైద్య ప్రమాణాలను మెరుగుపర్చండి



దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధులతోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. దవాఖానలు, బీమా సంస్థలకు సూచించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖఅన్ని దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధులతోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల ఎక్స్ఛేంజ్‌ను వేగవంతం చేయడం, నగదురహిత క్లెయిమ్‌ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడటంతోపాటు, కామన్ ఎంపానెల్‌మెంట్ నిబంధనల్ని పాటిస్తూ ప్రామాణిక వైద్యచికిత్స ప్రోటోకాల్స్‌ను రూపొందించాలని ఆయా రిప్రజెంటేటివ్‌లకు నాగరాజు సూచించినట్టు శుక్రవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.వైద్య రంగంలో పెరుగుతున్న ఖర్చులు, ప్రీమియం ధరలపైనా చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఆరోగ్య సంరక్షణ సేవలు అందరికీ అందుబాటు ధరల్లో లభించేందుకు కృషి చేయాలని ఫైనాన్స్ మినిస్ట్రీ కోరింది. ఆరోగ్య బీమా పాలసీదారులకు పారదర్శక, ప్రభావవంతమైన సేవలు అందించాలని బీమా సంస్థలకు నాగరాజు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. దవాఖానలు, బీమా సంస్థలకు సూచించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖఅన్ని దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధులతోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం సూచించారు. దవాఖానలు, బీమా సంస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని కూడా కోరారు.



## పాస్ ఉంటేనే లోపలికి అనుమతి

మరికొన్ని గంటల్లో మహేశ్-రాజమౌళి సినిమాకు సంబంధించిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ భారీ లెవల్లో జరగబోతుంది. శనివారం(నవంబరు 15) సాయంత్రం హైదరాబాద్ శివారులో ఈ వేడుక జరగనుంది. గత కొన్నిరోజుల్లో పలు ప్రమాదాలు జరిగిన దృష్ట్యా.. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే వీడియో రిలీజ్ చేసి తగు జాగ్రత్తలు చెప్పారు. ఇప్పుడు హీరో మహేశ్ బాబు వంతు వచ్చింది. పాస్‌పోర్ట్ (ఈవెంట్ పాస్) ఉంటేనే లోపలికి అనుమతి ఉంటుందని, లేదంటే మాత్రం వచ్చేయకండి అని సుతిమెత్తగా చెప్పారు. ఇంకా చాలా ఈవెంట్స్ ఉండనే ఉంటాయని అభిమానులు కంగారుపడొద్దని జాగ్రత్తలు చెప్పారు. 'ఈవెంట్ రోజున ఆర్ఎఫ్‌సీ మెయిన్ గేట్ మూసేసి ఉంటుంది. మీతో పాటు ఉన్న పాస్ స్కాన్ చేస్తే మీరు ఏ గేటు నుంచి రావాలో చూపిస్తుంది. ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించండి. పోలీసులకు, సెక్యూరిటీ వాళ్లకు సహకరించండి. పోలీసులు మనకు చెప్పింది ఏంటంటే.. అందరూ ఎంత తక్కువ ట్రాన్స్‌పోర్టేషన్‌తో వస్తే అందరికీ అంత ఈజీగా ఉంటుంది. పాస్‌పోర్ట్ లేకుండా కంగారుపడి వచ్చేయకండి. మనకు ఇంకా చాలా ఈవెంట్స్ ఉంటూనే ఉంటాయి. రేపు సాయంత్రం కలుద్దాం' అని మహేశ్ బాబు చెప్పారు.



## హీరోగా టాలీవుడ్ కమెడియన్.. టైటిల్‌తోనే హైప్!

టాలీవుడ్‌కు ఆణిముత్యంలా దొరికిన కమెడియన్ సత్య. అతని కామెడీ టైమింగ్ చూసి మరో బ్రహ్మానందం దొరికాడంటూ ఇప్పటికే ప్రశంసలొచ్చాయి. అటు నటుడిగా.. ఇటు కమెడియన్‌గా టాలీవుడ్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నారు. మత్తు వదలరా మూవీలతో సత్య తానేంటో నిరూపించుకున్నాడు. తెలుగు సినిమా కామెడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాడు. తాజాగా ఆయన హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. మత్తు వదలరా, హ్యాపీ బర్త్ డే చిత్రాలను తెరకెక్కించిన రితేశ్ రాణానే సత్యను హీరోగా ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రంపై టాలీవుడ్ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రాకి జెట్లీ అనే ఆసక్తికర టైటిల్ ఖరారు చేశారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ టాలీవుడ్ సినీ ప్రియులను తెగ ఆకట్టుకుంటోంది.



## 'అఖండ 2 : తాండవం' తో బాలయ్య మాస్ పండగ మొదలు

నందమూరి బాలకృష్ణ అంటే ప్రత్యేకమైన డైలాగ్ డెలివరీ, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ ఇంపాక్ట్ తప్పక గుర్తుకు వస్తాయి. స్క్రీన్ మీద కనిపిస్తే థియేటర్లు దద్దరిల్లుతాయి. ఇప్పుడు అదే ఎనర్జీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి బాలయ్య 'అఖండ 2 : తాండవం' తో సిద్ధమవుతున్నాడు. బోయపాటి శ్రీను %-% బాలయ్య కాంబినేషన్ అంటే ఎలాంటి స్థాయి హడావిడి జరుగుతుందో ప్రేక్షకులు బాగా తెలుసు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో అఖండ సీక్వెల్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. శివతాండవం చేస్తున్నట్టుగా బాలయ్య అద్భుతమైన లుక్ ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో అద్భుత స్పందన వచ్చింది. ఆ తర్వాత వచ్చిన టీజర్ మరింత సెన్సేషన్ క్రియేట్ చేసింది. బాలయ్య పవర్, బోయపాటి స్టైల్ ఎలివేషన్స్, తమన్ బ్లాస్టింగ్ బీజీఎం అన్ని కలిపి సినిమాపై అంచనాలు రెట్టింపు చేసింది. పాన్ ఇండియా ఆడియన్స్ కూడా ఈ సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాపై భారీ అంచనాల నడుమ ఇప్పుడు మేకర్స్ ముంబై పీవీఆర్ జుహూలో 'అఖండ 2' ఫస్ట్ సింగిల్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఇప్పటి వరకు బాలయ్య సినిమాలు హైదరాబాద్ లేదా ఆంధ్రా/తెలంగాణలో ప్రమోషన్స్ చేసేవి. కానీ ఈసారి పాన్ ఇండియా టార్గెట్‌తో నేరుగా ముంబైలో ఈవెంట్ ప్లాన్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఇదే ఈవెంట్‌తో సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభం కానున్నాయి. సంగీత దర్శకుడు ఎస్.తమన్ మొదటి భాగంలో అందించిన %బీ+వీ% ఇప్పటికీ కల్ట్ లెవెల్ లో ఉంది. ఈసారి కూడా అఖండ రేంజ్‌ను మించిపోయేలా సౌండ్ డిజైన్, %బీ+వీ%, పాటల్లో తన బెస్ట్ ఇచ్చాడు. నాలుగు నిమిషాల పాటు సాగిన ఈ పాటలో బాలకృష్ణ పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులకి మంచి అనుభూతి అందించాడు. బాలయ్య మాస్ ఇంపాక్ట్‌ను థియేటర్లలో ఎన్నడూ లేని విధంగా అనుభూతి చెందించేలా తమన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు అర్థమవుతుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న 'అఖండ 2 : తాండవం' డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. రిలీజ్‌కు ముందే ఫ్యాన్స్ సోషల్ మీడియాలో "తాండవం మొదలైంది" అంటూ భారీ ట్రెండ్ సృష్టిస్తున్నారు

## ఇలాంటివి చేస్తారని ఇంటర్వ్యూలకి రావాలంటేనే భయమేస్తుంది



నేషనల్ క్రష్ రష్మిక ఇటీవల 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకులను కన్నీరు పెట్టుకునేలా చేసింది.ఆమె నటనకు అమ్మాయిలతో పాటు సినీ సెలబ్రిటీలు సైతం ఫిదా అయిపోయారు. కానీ గత కొద్ది రోజులుగా ఆమెను నెటిజన్లు దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇటీవల చేసిన కామెంట్స్ కాస్త వివాదాస్పదమవ్వగా.. అమ్మడుని ఆడేసుకుంటున్నారు. అసలేం జరిగిందంటే.. రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్ము టాక్ షోలో పాల్గొని పలు కామెంట్లు చేసింది. కానీ ఇందులో మరీ ముఖ్యంగా.. అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ బాధ వాళ్లకు తెలిసేది అని చెప్పింది. ఇక వాటిని కాస్త తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఫైర్ అవుతున్నారు. మగవాళ్లు ఎంత కష్టపడుతున్నారో చూడు.. కుటుంబాన్ని మొత్తం పోషించేది మగవారే అని మండిపడుతున్నారు. అలాంటిది మగవారిని చులకనగా మాట్లాడుతావా? అని తిడుతున్నారు. తాజాగా, ఈ విషయంపై రష్మిక స్పందిస్తూ.. "నేను అందుకే ఇంటర్వ్యూలకు రాను. ఒకవేళ వస్తే ఏదో ఒకటి అడుగుతారు. ఆ ప్రశ్నలకు నేను చెప్పిన సమాధానాలను తప్పుగా అర్థం చేసుకుని నా మీద ట్రోల్స్ చేస్తారు. ఇటీవల మగవారికి పీరియడ్స్ రావాలన్న ఉద్దేశం వేరు. కానీ వాళ్లు అర్థం చేసుకున్నది వేరే. నా కామెంట్స్‌ను కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఎలాంటి దురుద్దేశం లేదు. ఇలాంటివి చూసినప్పుడు ఇంటర్వ్యూలకు రావాలంటేనే భయం వేస్తోంది" అని చెప్పుకొచ్చింది. కాగా.. రష్మిక త్వరలో 'మైసా' అనే పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## ఎలాంటి సమాజంలో జీవిస్తున్నామో ఇప్పుడే అర్థమైంది

షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుని నటనపై ఆసక్తితో హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతోంది చాందినీ చౌదరి. 'కలర్ ఫోటో' చిత్రంలో వచ్చి మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అప్పటినుంచి పలు చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాతో బిజీగా ఉంది. ఈ మూవీ నేడు గ్రాండ్‌గా విడుదలై.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, చాందినీ చౌదరి సోషల్ మీడియా ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఓ కార్ షోరూం వద్ద కొందరు వీధి కుక్కలను పట్టుకుని తీసుకువెళుతున్నారు. అయితే ఆ కుక్కను బంధించి ట్రాలీలో ఎక్కిస్తున్న క్రమంలో దాన్ని కింద నుంచి పైకి విసురుతున్నట్లుగా ఉంది. అందులో పట్టకపోవడంతో కుక్క కిందపడిపోతుంది. బ్రతికి ఉన్న కుక్కను వస్తువులా ట్రీట్ చేస్తూ నిర్లక్ష్యంగా దాన్ని పైకి విసరడం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ ఫైర్ అయింది. "నోరులేని జీవాల పట్ల ఇంతటి అమానుషమా. అవి కూడా మనలాగే ప్రాణులనే విషయాన్ని చాలామంది మర్చిపోయారు. వాటిని అలా విసరడం ఎంత ఘోరమైన చర్య. వాటికి హాని కలుగుతుందనే కనీస ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కనీసం జంతువుల పట్ల జాలీ, దయలేని సమాజంలో మనం జీవిస్తున్నాం అని ఈ సంఘటతో అర్థమైంది" అని రాసుకొచ్చింది. ఇక ఈ ఘటన విశాఖపట్నంలోని వరుణ్ మోటార్ ముందు జరిగినట్లు తెలపడంతో పాటు మున్సిపాలిటి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332